# వాస్తవం
డెయిలీ. కామ్
డిజిటల్ పత్రిక
ఉన్నది ఉన్నట్లుగా
బుధవారం 03.06.2026
ఎడిటర్: ఎం.కృష్ణారెడ్డి (కె.ఆర్)



జర్నలిస్ట్స్ సంక్షేమ సంఘం
Red 914/2015
జర్నలిస్ట్స్ సంక్షేమమే పరమావధిగా
జర్నలిస్ట్స్ హక్కుల కోసం....
వాళ్ల ప్రగతి కోసం... పత్రికా స్వేచ్ఛ కోసం...
సభ్యత్వ నమోదు కోసం సంప్రదించండి సెల్ నెం॥ 9618616110


# బరాబర్ మా జాగీరే

గద్దర్‌కు కారు కొనిచ్చా అని చెప్పినందుకు ముందు క్షమాపణ చెప్పాలంటూ పవన్‌ను మంత్రి పొన్నం ప్రభాకర్ డిమాండ్ చేశారు. చనిపోయిన వారి గురించి మాట్లాడాల్సిన అవసరం ఏంటి? అని ఏపీ డిప్యూటీ సీఎంను ఆయన సూటిగా ప్రశ్నించారు.

- తెలంగాణ నాలుగు కోట్ల ప్రజలది
- పవన్ కళ్యాణ్ పెయిడ్ ఆర్టిస్ట్
- తెలంగాణ ఏర్పాటును వ్యతిరేకించిన వ్యక్తి పవన్
- తనకి ఆంధ్రాలోనే దిక్కు లేదని పవనే చెప్పుకున్నాడు
- పవన్ కళ్యాణ్‌పై మంత్రి పొన్నం ప్రభాకర్ ఫైర్




వివరాలు 13లో


తెలంగాణ నాలుగు కోట్ల ప్రజల జాగీరు.. నీ అయ్యా జాగీరు కాదంటూ జనసేన పార్టీ అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌పై రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మండిపడ్డారు. మంగళవారం హైదరాబాద్‌లో జనసేనాని పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలపై మంత్రి పొన్నం ప్రభాకర్ గాంధీభవన్ వేదికగా స్పందించారు.మిస్టర్ పవన్ కళ్యాణ్.. ఇది మా అయ్యా జాగీరే అని మంత్రి పొన్నం స్పష్టం చేశారు. పవన్ కల్యాణ్ ఇక్కడికి వచ్చి పీకేదేంటీ? అని ఆయన ప్రశ్నించారు. పవన్ కల్యాణ్ పెయిడ్ ఆర్టిస్ట్ అని అభివర్ణించారు.

తెలంగాణ మీ అయ్య జాగీరా

పోరాట స్ఫూర్తితో ఉత్తేజం పొందాం : ఏపీ డిప్యూటీ సీఎం పవన్

# తెలంగాణలో జనసేన పోటీ




వివరాలు 13లో


**దేశంలో తెలంగాణ అంతర్భాగం**

**మీ తాటాకు చప్పుళ్లకు జనసేన భయపడదు**

**భయపడేవాడినే అయితే పార్టీ పెడతానా?**

**తెలంగాణ అంటే గౌరవం ఉంది పవన్ కల్యాణ్**

తెలంగాణలో జనసేన పార్టీ ఉంటుందని ఆ పార్టీ అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రకటించారు. తెలంగాణలో పోటీ చేస్తామని ఆయన కుండ బద్దలు కొట్టారు. మంగళవారం జూబ్లీహిల్స్‌లోని జనసేన పార్టీ కార్యాలయంలో ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మాట్లాడుతూ.. దేశంలో తెలంగాణ అంతర్భాగమని స్పష్టం చేశారు. తెలంగాణను వ్యతిరేకించిన వారే.. పదవుల్లో ఉన్నారని.. ఎమ్మెల్యేలు అయ్యారని పవన్ కల్యాణ్ వివరించారు. తెలంగాణ అంటే గౌరవం ఉంది కనుకే కొండగట్టు ఆలయానికి కోట్ల రూపాయిలు విరాళంగా ఇచ్చామన్నారు పవన్ కల్యాణ్. మీ తాటాకు చప్పుళ్లకు జనసేన పార్టీ భయపడదన్నారు. భయపడేవాడినే అయితే పార్టీ పెడతానా? అని ప్రశ్నించారు. తెలంగాణకు ద్రోహం జరిగితే మొట్టమొదట గొంతులేపేది జనసేన పార్టీనే అని స్పష్టం చేశారు. ఏం చేసినా ఓట్ల కోసం కాదు.. తనకు తెలంగాణపై ప్రేమ, మమకారం ఉన్నాయన్నారు.

# తెలంగాణ కోసం ఎంతకైనా తెగిస్తాం..

హైదరాబాద్, జూన్02: ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం, జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్‌పై తెలంగాణ రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మండిపడ్డారు. తెలంగాణ అవతరణ దినోత్సవం రోజు రాష్ట్రమంతా సంబురాలు జరుపుకుంటుంటే.. పక్క రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఈ గడ్డపై నిలబడి తన అక్కసు వెళ్లగక్కారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలం గాణ అంటే అణువణువునా అదే ద్వేషం, అదే వివక్ష ఇంకా మీ మాటల్లో స్పష్టంగా కనిపిస్తుందన్నారు.తెలంగాణ మీ అయ్య జాగీరా? అని పవన్ కళ్యాణ్ వాడిన భాష చూస్తుంటే రక్తం మరుగుతున్నదని పేర్కొన్నారు. తెలంగాణ కోసం ఆత్మబలిదానాలు



చేసుకున్న మా అమరవీరులను అవమానించే విధంగా నీ మాట లున్నాయని పవన్ కల్యాణ్‌కు స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం మంత్రి పదవి త్యాగం చేసి, ఆమరణ నిరహార దీక్ష చేసిన చరిత్రలు మావని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఈ సందర్భంగా గుర్తు చేశారు.టీడీపీ, బీజేపీ కలిసి జట్టుగా తెలంగాణపై మళ్లీ కుట్రలు చేస్తున్నట్లుగా మాకు అనుమానం కలుగుతున్నదని ఆయన తెలిపా రు. ఇక్కడ వ్యాపారాలు చేసుకోండి గానీ, తెలంగాణ అస్థిత్వాన్ని కించపరిస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఆ తర్వాత జరిగే పరిణామాలకు మీరే బాధ్యులు.. మా సహనాన్ని పరీక్షించొద్దంటూ పవన్ కల్యాణ్‌కు కోమటిరెడ్డి వెంకటరెడ్డి సూచించారు. 6 సార్లు చట్ట సభలకు ఎన్నికైన సీనియర్ పొలిటీషియన్‌గా మీకు సలహా ఇస్తున్నానన్నారు.డిప్యూటీ సీఎం హోదాలో ఉన్న మీరు మీ ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిపై దృష్టి సారించాలని పవన్ కల్యాణ్‌కు ఆయన హితవు పలికారు. రెండు ప్రాంతాలు అభివృద్ధిలో పోటీపడాలి తప్ప ప్రాంతీయ విద్వేషాల్లో కాదని మంత్రి కోమటిరెడ్డి కుండబద్దలు కొట్టారు. ఇకపై ఆంధ్రా కాంట్రాక్టర్లకు తెలం గాణలో ఒక్క ప్రాజెక్ట్ కూడా ఇవ్వబో మని ప్రకటించారు.అందుకోసం ఎలాం టి చట్టం తీసుకురావడానికైనా తాము వెనకాడబోమన్నారు. తెలంగాణ కోసం ఎంతకైనా తెగిస్తాం.. బరిగీసి నిలబడతాం.. తస్మాత్ జాగ్రత్త అంటూ పవన్ కల్యాణ్‌కు మంత్రి వెంకటరెడ్డి స్పష్టం చేశారు. ఈ మేరకు మంత్రి ఒక ప్రకటన విడుదల చేశారు.

ఖండాలన్నీ కదంతొక్కే సమరం.. ఊహకందని విన్యాసాలు.. లిప్తపాటులో తలకిందులయ్యే ఫలితాలు.. అవధుల్లేని ఆనందాలు.. అంతులేని నిర్వేదాలు.. ఇలా భూగోళం మొత్తాన్ని 'బంతి'లా ఆడేసే.. టోర్నీలకెల్లా బంపర్ టోర్నీ.. సాకర్ సమరానికి వేళైంది. యావత్ ప్రపంచానికి ఫుట్‌బాల్ ఫీవర్ ఎక్కించే మాస్ మహా జాతర 'ఫిఫా వరల్డ్‌కప్' ఈ నెల 11న ఆరంభం కానుండగా.. వచ్చే నెల 19న న్యూయార్క్‌లో జరిగే మెగా ఫైనల్‌తో ముగియనుంది. నాలుగేళ్లకొకసారి ప్రపంచం మొత్తాన్నీ ఉర్రూతలూగించే సాకర్ సంరంభానికి ఈసారి అమెరికా, కెనడా, మెక్సికో సంయుక్తంగా ఆతిథ్యం ఇస్తున్నాయి.

## ఖండాలన్నీ కదంతొక్కే

# సాకర్ సమరం

★ ప్రపంచ ఫుట్‌బాల్ మహా సంగ్రామం ★

- 39 రోజులు
- 48 జట్లు
- 104 మ్యాచ్‌లు

39 రోజులపాటు టోర్నీ సాగనుండగా.. 104 మ్యాచ్‌లకు 16 నగరాలు ఆతిథ్యం ఇవ్వనున్నాయి. బరిలోకి దిగే జట్ల సంఖ్యను 32 నుంచి 48కి పెంచారు. ఆయా జట్లను నాలుగేసి చొప్పున 12 గ్రూప్‌లుగా వర్గీకరించారు.



విజయం కోసం జట్ల మధ్య హోరాహోరీ పోరు

ప్రపంచం మొత్తం ఎదురుచూస్తున్న ఫుట్‌బాల్ పండుగ

అభిమానుల హర్షధ్వానాలతో మార్మోగనున్న స్టేడియాలు

## గోల్ కోసం పోరాటం... గెలుపు కోసం సమరం!

నాలుగేళ్లకొకసారి ప్రపంచం మొత్తాన్నీ ఉర్రూతలూగించే సాకర్ సంరంభానికి ఈసారి అమెరికా, కెనడా, మెక్సికో సంయుక్తంగా ఆతిథ్యం ఇస్తున్నాయి. 23వ ఫిఫా వరల్డ్‌కప ఈ నెల 11న ఆరంభం కానుండగా.. వచ్చే నెల 19న న్యూయార్క్‌లో జరిగే మెగా ఫైనల్‌తో ముగియనుంది. డిఫెండింగ్ చాంప్‌గా అర్జెంటీనా బరిలోకి దిగనుంది. ఇప్పటి వరకు జరిగిన ఈవెంట్లు ఒక లెక్క కాగా.. ఇప్పుడు జరగబోయేది అంతకు మించి అన్నట్టుగా సాగనుంది. 39 రోజులపాటు టోర్నీ సాగనుండగా.. 104 మ్యాచ్‌లకు 16 నగరాలు ఆతిథ్యం ఇవ్వనున్నాయి. బరిలోకి దిగే జట్ల సంఖ్యను 32 నుంచి 48కి పెంచారు. ఆయా జట్లను నాలుగేసి చొప్పున 12 గ్రూప్‌లుగా వర్గీకరించారు. ప్రతి గ్రూప్ నుంచి టాప్-2లో నిలిచిన జట్లతోపాటు మూడో స్థానంలో అత్యుత్తమ ప్రదర్శన కనబరచిన మరో 8 జట్లను నాకౌట్ రౌండ్-32కు ఎంపిక చేయనున్నారు. మొత్తంగా కలల కప్‌ను సొంతం చేసుకోవాలంటే ఆయా జట్లు 8 మ్యాచ్‌లు నెగ్గాల్సి ఉంటుంది.ఇప్పటి వరకు జరిగిన 22 ప్రపంచ కప్‌ల్లో.. 11సార్లు ఐరోపా దేశాలు ఆతిథ్యం ఇచ్చాయి. ఆసియాలో తొలిసారి 2002లో జపాన్, కొరియాలు సంయుక్తంగా నిర్వహించాయి. 2010లో ఆఫ్రికా ఖండానికి మొదటిసారి వరల్డ్‌కప్ నిర్వహణ హక్కులు దక్కాయి. 2022 వరల్డ్‌క్‌పనకు పశ్చిమాసియా దేశమైన ఖతార్ వేదికైంది.మూడోసారి వరల్డ్‌క్‌పనకు ఆతిథ్యం ఇస్తున్న దేశంగా మెక్సికో అరుదైన రికార్డును సొంతం చేసుకోనుంది. 1970, 1986లో రెండుసార్లు మెక్సికో సాకర్ కప్‌ను నిర్వహించింది. ఇప్పుడు అమెరికా, కెనడాతో కలసి మూడోసారి టోర్నీ జరపనుంది. అంతే కాకుండా మూడు దేశాలు సంయుక్తంగా వరల్డ్‌కప్‌ను నిర్వహించడం కూడా టోర్నీ చరిత్రలో ఇదే తొలిసారి. బ్రెజిల్‌పాటు ఇటలీ, ఫ్రాన్స్, జర్మనీలు రెండేసిసార్లు వరల్డ్‌క్‌పనకు ఆతిథ్యం ఇచ్చాయి.సాకర్ వరల్డ్‌క్‌పను బ్రెజిల్ అత్యధికంగా ఐదుసార్లు సొంతం చేసుకోగా.. జర్మనీ, ఇటలీలు నాలుగేసి సార్లు దక్కించుకున్నాయి. అర్జెంటీనా మూడుసార్లు.. ఫ్రాన్స్, ఉరుగ్వే రెండేసి సార్లు సొంతం చేసుకొన్నాయి. ఇంగ్లండ్, స్పెయిన్ చెరోసారి మెగా కప్‌ను ముద్దాడాయి.సాకర్‌ను తొలిసారి 1900 ఒలింపిక్స్‌లో ప్రవేశపెట్టగా.. 1904లో ఫిఫా ఏర్పడింది. 'వరల్డ్‌కప్ పితామహుడు'గా చెప్పుకొనే ఫిఫా మాజీ అధ్యక్షుడు జూలెస్ రిమెట్.. 1920 విశ్వక్రీడల్లో సాకర్ కప్ ప్రతిపాదన చేశాడు. 1930లో తొలి ఫిఫా వరల్డ్‌క్‌పను 13 జట్లతో ఉరుగ్వేలో నిర్వహించారు. ఆతిథ్య దేశమైన ఉరుగ్వే 4-2తో అర్జెంటీనాను ఓడించి ఆరంభ టైటిల్‌ను సొంతం చేసుకొంది. ఆ తర్వాతి 1934లో ఇటలీ, 1938లో ఫ్రాన్స్ నిర్వహించాయి. 1942 మెగా కప్‌ను హిట్లర్ ఆధ్వర్యంలో జర్మనీలో జరపాలనుకొన్నా.. ప్రపంచ యుద్ధం కారణంగా రద్దు చేశారు. 1946లో కూడా వరల్డ్‌వార్ కారణంగా ఆగింది. ఇక, 1950 నుంచి ప్రతి నాలుగేళ్ల కొకసారి నిర్వహిస్తూనే వస్తున్నారు. భవిష్యత్‌లో 2030 వరల్డ్‌క్‌పను మొరాకో, స్పెయిన్, పోర్చుగల్ సంయుక్తంగా జరపనుండగా.. 2034 మెగా టోర్నీ హక్కులను సౌదీ అరేబియా దక్కించుకొంది.

# ఇది కేవలం నిరుద్యోగం కాదు,

# జాతీయ వైఫల్యం

**ఈ దేశంలో** ఏటా లక్షలాది యువతీయువకులు పట్టాలు చేతపట్టుకొని కళాశాలల నుండి ఆశలతో బయటకు వస్తున్నారు. బీటెక్ అయినా, ఎంబీఏ అయినా, ఎంఏ అయినా ప్రతి డిగ్రీ వెనక ఒక అందమైన కల ఉంటుంది, ఒక మధ్యతరగతి కుటుంబం యొక్క దశాబ్దాల నిరీక్షణ ఉంటుంది. కానీ ఆ కలలు ఆచరణలో చేదు నిరాశగా మారుతున్నాయి. ఉద్యోగ మార్కెట్‌లో సరైన స్థానం దొరకక, అర్హతలు ఉన్నా అవకాశాలు లేక, మన యువత నిరాశలో కూరుకుపోతోంది. ఇది కేవలం ఒక వ్యక్తిగత విషాదమో, ఒక కుటుంబ సమస్య మాత్రమే కాదు ఇది ముమ్మాటికీ ఒక జాతీయ వైఫల్యం. ఈ వ్యవస్థాగత వైఫల్యానికి పూర్తి బాధ్యత వహించాల్సింది పాలకులే, మన ప్రభుత్వాలే.

**భారత్‌లో** నేడు 20 నుంచి 30 సంవత్సరాల మధ్య వయసు ఉన్న యువతలో నిరుద్యోగ రేటు జాతీయ సగటు కంటే మూడు రెట్లు ఎక్కువగా ఉందని గణాంకాలు చెప్తున్నాయి. రాష్ట్రాల పరిస్థితి మరింత ఆందోళనకరంగా మారింది. ముఖ్యంగా తెలుగు రాష్ట్రాలైన తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లలో ఇంజినీరింగ్, ఆర్ట్స్, కామర్స్ విభాగాల్లో ఉత్తీర్ణులైన వేలమంది విద్యార్థులు ప్రైవేటు కంపెనీలలో అతి తక్కువ జీతాలతో, ఎలాంటి హక్కులు లేకుండా వెట్టిచాకిరీ చేస్తున్నారు. లేదా ఏ ఉద్యోగమూ దొరకక, సమాజానికి ముఖం చూపించలేక ఇళ్ళలో కూర్చుంటున్నారు. ఈ చేదు వాస్తవం ఏ రాజకీయ నాయకుడికీ నచ్చకపోవచ్చు, కానీ జనం జీవితాల్లో మాత్రం ఇది నిత్యసత్యం. పట్టా ఉంది, అర్హత ఉంది, రాత్రింబగళ్ళు శ్రమించే తత్వం ఉంది కానీ చేతిలో ఉద్యోగం లేదు. ఇదే నేటి తెలుగు యువత యొక్క నిజమైన నిలువెత్తు చిత్రం. ఈ దుస్థితికి ఏ ప్రభుత్వమైనా సమాధానం చెప్పాల్సిందే. పరిస్థితి ఎంత తీవ్రంగా ఉందో అర్థం చేసుకోవడానికి ఈ క్రింది వాస్తవాలను గమనించాలి. భారత్ లో ప్రతి సంవత్సరం కొత్తగా 1.5 కోట్లకు పైగా మంది ఉద్యోగ అన్వేషకులు శ్రమ మార్కెట్‌లో ప్రవేశిస్తున్నారు. అందులో 50% కంటే తక్కువ మందికే నిరంతర, గౌరవప్రదమైన ఉద్యోగం లభిస్తోంది. తెలుగు రాష్ట్రాల్లో అన్నా సర్కారీ ఉద్యోగ నోటిఫికేషన్‌లు సగటున 3 నుంచి 5 సంవత్సరాలకు ఒకసారి మాత్రమే వస్తున్నాయి. అవి కూడా కోర్టు కేసుల చుట్టూ తిరుగుతున్నాయి. ప్రైవేటు రంగంలో చాలా ఉద్యోగాలు ఒప్పంద ఆధారంగా, కనీస హక్కులు మరియు భద్రత లేకుండా ఇస్తున్నారు. పట్టభద్రులలో దాదాపు 40% మంది తమ చదువుకు అస్సలు సంబంధం లేని చిన్న పనులు చేస్తూ పొట్ట పోసుకుంటున్నారని అధ్యయనాలు చెప్తున్నాయి. ఇంత ఘోరమైన పరిస్థితి ఏర్పడటానికి ముఖ్యమైన కారణం ప్రభుత్వాలు అనుసరిస్తున్న విద్యా–ఉపాధి విధానాలలో ఉన్న తీవ్రమైన లోపాలు. దశాబ్దాల తరబడి, రాష్ట్ర మరియు కేంద్ర ప్రభుత్వాలు విద్యను విస్తరించాయి, ప్రైవేటు కళాశాలలు పెంచాయి, యూనివర్సిటీలు స్థాపించాయి. కానీ ఆ విద్యకు తగిన ఉద్యోగావకాశాలు సృష్టించే కనీస బాధ్యతను మాత్రం విస్మరించాయి. విద్య అనేది ఒక సంపూర్ణ ఉపకరణం దాని అంతిమ ఫలం గౌరవప్రదమైన ఉద్యోగం, సుస్థిర జీవనోపాధి. ఆ ఫలాన్ని అందించే బలమైన వ్యవస్థను నిర్మించకపోవడం అనేది ప్రభుత్వ పరిపాలనా వైఫల్యానికి నిదర్శనం. ప్రభుత్వాలు మాటల్లో యువత మా శక్తి, దేశ సంపద అంటాయి. ఎన్నికల సమయంలో లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం, నిరుద్యోగ భృతి ఇస్తాం అని రంగురంగుల వాగ్దానాలు చేస్తాయి. కానీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ మాటలు గాలిలో కలిసిపోతాయి. పెద్ద పెద్ద జాబ్ ఫెయిర్, నైపుణ్య కేంద్రాల ప్రారంభ వేడుకల ఫోటోలు, యువతను ఉత్సాహపరిచే ఆర్భాటపు ప్రకటనలు మాత్రమే పేపర్లలో వస్తాయి వాస్తవ ఉద్యోగాలు మాత్రం రావు. ఈ మాటల–చేతల మధ్య ఉన్న అగాధమే నేటి యువత మానసిక విషాదానికి పెద్ద కారణం.

**ప్రభుత్వ రంగంలో** ఉద్యోగ నియామకాలు చూస్తే, గత పదేళ్ళలో రాష్ట్ర స్థాయిలో నియామకాలు నానాటికీ తగ్గుతున్నాయి. గ్రూప్–1, గ్రూప్–2, డిఎస్సీ, కానిస్టేబుల్ వంటి పదవులకు నోటిఫికేషన్ వస్తే చాలు లక్షల మంది దరఖాస్తు చేసుకుంటారు. ఒక్క వేయి పోస్టులకు పది లక్షల మంది పోటీ పడే దుర్భర పరిస్థితి నేడు నెలకొంది. ఇది వ్యవస్థ ఘోర వైఫల్యానికి అద్దం పడుతోంది. తగినన్ని పోస్టులు సృష్టించకుండా, ఉద్యోగ మార్కెట్‌ను విస్తరించకుండా, ఇంత తీవ్రమైన పోటీ పరిస్థితి ఏర్పడటానికి పాలకుల నిర్లక్ష్యమే కారణం. ప్రైవేటు రంగం గురించి మాట్లాడితే, పరిస్థితి మరింత దయనీయంగా ఉంది. ఐటీ, ఫార్మా, మాన్యుఫాక్చరింగ్ రంగాల్లో ఉద్యోగాలు ఉన్నాయి, నిజమే కానీ అవి అన్నీ అర్హతకు తగిన జీతాలతో రావడం లేదు. ఒక ఇంజినీరింగ్ పట్టభద్రుడికి నెలకు కేవలం 12,000–15,000 రూపాయలు ఇచ్చి గొడ్డుచాకిరీ చేయించుకోవడం ఒక అవమానకరమైన వాస్తవం. ఈ దోపిడీని నియంత్రించే శ్రమ చట్టాల అమలు విషయంలో ప్రభుత్వాలు మెతకగా వ్యవహరిస్తున్నాయి. పెట్టుబడిదారుల ప్రయోజనాలు కాపాడటానికి మురిసిపోయే నేతలు, శ్రామికుల హక్కుల విషయంలో మాత్రం నోరు మూసుకుంటున్నారు. నైపుణ్య అభివృద్ధి పేరిట ప్రభుత్వాలు కోట్లాది రూపాయల ప్రజల సొమ్ము ఖర్చు చేస్తున్నాయి. కానీ స్కిల్ ఇండియా, యువ చేతనా కేంద్రాలు వంటివి అనేకం కేవలం కాగితాల పైనే ఉన్నాయి. శిక్షణ ఇచ్చిన తర్వాత ఆ నైపుణ్యానికి

> **భారత్‌లో నేడు 20 నుంచి 30 సంవత్సరాల మధ్య వయసు ఉన్న యువతలో నిరుద్యోగ రేటు జాతీయ సగటు కంటే మూడు రెట్లు ఎక్కువగా ఉందని గణాంకాలు చెప్తున్నాయి. రాష్ట్రాల పరిస్థితి మరింత ఆందోళనకరంగా మారింది. ముఖ్యంగా తెలుగు రాష్ట్రాలైన తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లలో ఇంజినీరింగ్, ఆర్ట్స్, కామర్స్ విభాగాల్లో ఉత్తీర్ణులైన వేలమంది విద్యార్థులు ప్రైవేటు కంపెనీలలో అతి తక్కువ జీతాలతో, ఎలాంటి హక్కులు లేకుండా వెట్టిచాకిరీ చేస్తున్నారు. లేదా ఏ ఉద్యోగమూ దొరకక, సమాజానికి ముఖం చూపించలేక ఇళ్ళలో కూర్చుంటున్నారు.**

తగిన ఉద్యోగం ఎక్కడ ఉంది? ప్రభుత్వాలు శిక్షణ ఇస్తాయి, కానీ ఉద్యోగం ఇవ్వరు ఇది అర్థరహితమైన వ్యవహారం. ఒక చేత్తో ఇచ్చి, మరొక చేత్తో లాక్కోవడం లాంటి ఈ నాటకం ఇకనైనా ఆగాలి. గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చిన విద్యార్థుల పరిస్థితి మరింత దారుణంగా ఉంది. పేద కుటుంబాల నుండి వచ్చిన యువకులు అప్పులు చేసి, పొలాలు అమ్మి చదివి, పట్టభద్రులై, ఉద్యోగం దొరకక నిరాశలో కుదేలవుతున్నారు. ఇంట్లో అప్పుల ఒత్తిడి, సమాజంలో అవమానం ఈ రెండు మూలాల నుండి వచ్చే వేదన భరించలేక కొందరు యువకులు తీవ్రమైన నిర్ణయాలు తీసుకుంటున్నారు. ఈ విషాదానికి ఏ ప్రభుత్వం జవాబు చెప్పగలదు? నిరుద్యోగం వల్ల కలిగే మానసిక సంక్షోభాన్ని పరిష్కరించే ప్రణాళిక ఏ పాలక




## ఏది నిజం?

పక్షానికి ఉంది? నేటి విద్యావ్యవస్థలో పాఠ్య ప్రణాళిక పరిశ్రమ అవసరాలకు భిన్నంగా, పాత పద్ధతిలోనే సాగుతోంది. దీనివల్ల విద్యార్థులకు ప్రాక్టికల్ పరిజ్ఞానం లభించకుండా కేవలం థియరీ చదువులకే పరిమితం కావాల్సి వస్తోంది. ఫలితంగా చదువు ముగిశాక వారిలో కనీస ఉద్యోగ సంసిద్ధత కరువై, ఉపాధి అవకాశాలు దక్కించుకోలేకపోతున్నారు. ఈ సంక్షోభానికి తక్షణ పరిష్కారంగా, మార్కెట్ అవసరాలకు అనుగుణంగా పాఠ్య ప్రణాళికను మార్చడం, ప్రతి విద్యార్థికి ఇంటర్న్‌షిప్ కార్యక్రమాలను తప్పనిసరి చేయడం మరియు తరగతి గదుల్లోనే కెరీర్ గైడెన్స్‌ను ఒక భాగంగా మార్చడం ఎంతో అవసరం. నేడు కళాశాలల్లో బోధించేది వేరు, పరిశ్రమలకు కావలసింది వేరు. ఈ అంతరాన్ని పూడ్చే బాధ్యత ముమ్మాటికీ ప్రభుత్వాలదే. ఇది చదువు కాదు, చదువుల వ్యాపారం మాత్రమే అయింది. స్టార్టప్ పాలసీలు, ఎంఎస్ఎంఈ ప్రోత్సాహకాలు, ఎగుమతి రంగంలో పెట్టుబడులు ఇవన్నీ ఉద్యోగ కల్పనకు దోహదపడవచ్చు, నిజమే. కానీ ఇవి దీర్ఘకాలిక పరిష్కారాలు. తక్షణ పరిష్కారంగా ప్రభుత్వాలు ఏమి చేస్తున్నాయి? ప్రజలు ఓటు వేసి ఎన్నుకున్న నాయకులు, ప్రజల పన్ను డబ్బులతో జీతాలు తీసుకుంటున్న అధికారులు ఈ ప్రశ్నకు జవాబు ఇవ్వాల్సిన బాధ్యత వారిదే. యువత యొక్క శక్తిని వృధా చేయడం అంటే దేశం యొక్క భవిష్యత్తును అంధకారంలో నెట్టడమే. డిగ్రీలు పెరగాలి, కానీ వాటితో పాటే ఉద్యోగాలూ పెరగాలి. చదువు మరియు ఉద్యోగం మధ్య ఉన్న అంతరాన్ని పూడ్చడం ప్రభుత్వాల ప్రాథమిక బాధ్యత. ఈ బాధ్యత నుండి పారిపోవడాన్ని ప్రజలు ఇక సహించరు. తదుపరి ఎన్నికల్లో ఈ ప్రశ్నకు జవాబు అడగడానికి యువత సిద్ధంగా ఉందని పాలకులు గుర్తించాలి. నిరుద్యోగం అనేది ఒక్క గణాంకం కాదు అది కొన్ని కుటుంబాల అశ్రువులు, కొన్ని తల్లిదండ్రుల నిరీక్షణలు, కొందరు యువకుల నలిగిన కలలు. ఆ కన్నీళ్ళకు జవాబివ్వాల్సిన బాధ్యత ప్రభుత్వాలకు ఉంది. డిగ్రీల గుట్ట పెద్దదవుతూనే ఉంది ఉద్యోగాల గుట్ట ఎప్పుడు పెరుగుతుంది? ఈ ప్రశ్న ఇప్పుడు ప్రతి తెలుగు ఇంట్లో ప్రతిధ్వనిస్తోంది. జవాబు ప్రభుత్వాల దగ్గరే ఉంది ఇచ్చే సత్తా, చిత్తశుద్ధి ఉంటే!

**డా . సూర్యదేవర రామకృష్ణ**
9490754169



# భారత్‌లో వాషింగ్ మెషిన్ సంస్కృతి

2014 తర్వాత భారతదేశంలో కేవలం ప్రభుత్వం మాత్రమే మారలేదు. “నేరం” అనే పదానికి రాజకీయ అర్థం కూడా పూర్తిగా మారిపోయిందన్న విమర్శ ఇప్పుడు దేశవ్యాప్తంగా వినిపిస్తోంది. ఒకప్పుడు అవినీతి పరులు, ఆర్థిక నేరస్థులు, మైనింగ్ మాఫియా, చిట్‌ఫండ్ కుంభకోణాల సూత్రధారులు, హత్య–అత్యాచార ఆరోపణలు ఎదుర్కొంటున్న పలువురు రాజకీయ నాయకులు... భారతీయ జనతా పార్టీలో చేరిన వెంటనే వాషింగ్ మెషిన్‌లో “శుద్ధి” చెంది పవిత్రులుగా మారిపోతున్నారన్న ఆరోపణలు భారత ప్రజాస్వామ్య చరిత్రలో ఎన్నడూ లేనంత తీవ్రంగా చర్చకు వచ్చాయి. ప్రతిపక్షంలో ఉన్నంతకాలం ఈడీ, సీబీఐ, ఇన్‌కమ్ ట్యాక్స్, ఎన్ఐఏ, యూఏపీఏ కేసులతో వెంటాడి, అధికార పక్షానికి లంచాలు ,చందాల రూపంలో, ఎన్నికల బాండ్ల పేరుతో దాసోహం అన్న వెంటనే కేసులు చల్లబడటం లేదా పూర్తిగా కనుమరుగవడం ప్రజల ముందే జరుగుతున్న రాజకీయ నాటకంగా మారిపోయింది.
ఈ విషయంలో భారత్ అత్యున్నత న్యాయ స్థానం సుప్రీంకోర్టు కూడా సుమోటోగా కేసులు నమోదు చేసి విచారణ చేసే అధికారం ఉండి కుండా చేష్టలుడిగి చోద్యం చూస్తుంది. పరోక్షంగా ఎవరికి సహకరిస్తున్నట్లు? ప్రజలు మౌనంగా ఉన్నా...ప్రధాన మీడియాలో చర్చ జరగకున్నా...అన్ని విషయాలను సమగ్రంగా అర్థం చేసుకుంటున్నారు.
దేశంలో ఇప్పుడు ఒక కొత్త రాజకీయ సామెత పుట్టింది – “బీజేపీ వాషింగ్ మెషిన్”. అంటే అవినీతి ఆరోపణలతో ఉన్న నేతలు బీజేపీలో చేరగానే అతనిపై ఉన్న మచ్చలు మాసిపోతాయి. ఈ విమర్శను ప్రతిపక్షాలే కాదు, పలువురు మాజీ న్యాయమూర్తులు, జర్నలిస్టులు, అంతర్జాతీయ మీడియా సంస్థలు కూడా ప్రస్తావించాయి. అమెరికా పత్రిక “వాషింగ్టన్ పోస్ట్”, బ్రిటన్‌కు చెందిన “బీబీసీ”, “ది గార్డియన్”, “అల్ జజీరా”, “ది ఎకనమిస్ట్” వంటి అంతర్జాతీయ మీడియా సంస్థలు భారత దర్యాప్తు సంస్థల రాజకీయ వినియోగంపై పలు కథనాలు ప్రచురించాయి. “ప్రజాస్వామ్యంలో విచారణ సంస్థలు అధికార పార్టీకి రాజకీయ ఆయుధాలుగా మారుతున్నాయా?” అన్న ప్రశ్న ప్రపంచస్థాయిలో చర్చకు వచ్చింది.
మహారాష్ట్రలో అజిత్ పవార్‌పై వేల కోట్ల రూపాయల కోఆపరేటివ్ బ్యాంక్ కుంభకోణం కేసులు నమోదయ్యాయి. ఈడీ దాడులు, విచారణలు, మీడియా లీకులు దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించాయి. కానీ రాజకీయ సమీకరణాలు మారి ఆయన బీజేపీతో చేతులు కలిపిన తర్వాత కేసుల వేడి ఒక్కసారిగా తగ్గిపోయిందన్న విమర్శలు వచ్చాయి. ఇదే రాష్ట్రంలో నారాయణ్ రాణే, భావనా గవ్లీ వంటి నేతలపై కూడా దర్యాప్తు సంస్థల చర్యలు రాజకీయ ఒత్తిడికి అనుగుణంగా మారుతున్నాయన్న ఆరోపణలు వచ్చాయి.
అస్సాంలో హిమంత బిశ్వ శర్మ కాంగ్రెస్‌లో ఉన్నప్పుడు శారదా చిట్‌ఫండ్ కేసులో ఆయన పేరు వినిపించింది. బీజేపీలో చేరిన తర్వాత ఆ కేసు రాజకీయంగా కనిపించకుండా పోయిందని ప్రతిపక్షాలు విమర్శించాయి. పశ్చిమ బెంగాల్‌లో సువేందు అధికారి, ముకుల్ రాయ్, తృణమూల్ కాంగ్రెస్‌కు చెందిన పలువురు నేతలు బీజేపీలో చేరిన తర్వాత వారి మీద ఉన్న విచారణలు చల్లబడటం “రాజకీయ పునర్జన్మ”లా మారింది. ఇక ఆర్థిక నేరాల విషయానికి వస్తే దేశ ప్రజల డబ్బు దోచుకొని విదేశాలకు పారిపోయిన నీరవ్ మోదీ, మెహుల్ చోక్సీ, విజయ్ మాల్యా వంటి వ్యక్తులు భారత బ్యాంకింగ్ వ్యవస్థను కుదేలు చేశారు. లక్షల కోట్ల రూపాయల నిరర్థక ఆస్తుల భారాన్ని సాధారణ ప్రజలపై మోపి, కార్పొరేట్ నేరస్థులు విదేశీ విలాస జీవితాలు గడపడం దేశ ఆర్థిక వ్యవస్థకు అవమానకర ఘట్టంగా మారింది. “దేశభక్తి” పేరుతో రాజకీయ ప్రచారం చేసిన పాలకులు ఈ స్థాయి ఆర్థిక నేరాలను ఎందుకు అడ్డుకోలేకపోయారన్న ప్రశ్నకు ఇంకా సమాధానం లేదు. అదానీ గ్రూప్‌పై అమెరికాకు చెందిన హిండెన్‌బర్గ్ రీసెర్చ్ సంస్థ చేసిన ఆరోపణలు ప్రపంచవ్యాప్తంగా సంచలనం సృష్టించాయి. షేర్ మార్కెట్ మోసాలు, షెల్ కంపెనీలు, విదేశీ అక్రమ పెట్టుబడులపై వచ్చిన ప్రశ్నలకు కేంద్ర ప్రభుత్వం నేరుగా సమాధానం చెప్పకుండా పార్లమెంటులో చర్చనే తప్పించుకుందని ప్రతిపక్షాలు ఆరోపించాయి. భారత ప్రభుత్వానికి, కార్పొరేట్ దిగ్గజాలకు మధ్య ఉన్న సాన్నిహిత్యం ప్రజాస్వామ్యాన్ని “కార్పొరేట్ రాజ్యం”గా మారుస్తోందని విమర్శలు వచ్చాయి. దర్యాప్తు సంస్థల ఎంపిక చేసిన దాడుల జాబితా కూడా చిన్నది కాదు.
ఢిల్లీ మాజీ ఉప ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్, మనీష్ సిసోడియా, ఆమ్ ఆద్మీ పార్టీ ఎంపీ సంజయ్ సింగ్, జార్ఖండ్ మాజీ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్, తమిళనాడు మంత్రి సెంథిల్ బాలాజీ, శివసేన నేత సంజయ్ రౌత్ -- వీరిపై ఈడీ, సీబీఐ దాడులు పెద్ద ఎత్తున జరిగాయి. మీడియా ముందే వారిని “అవినీతి చిహ్నాలు”గా చూపించిన తర్వాత, కోర్టుల్లో విచారణలు సాగినపుడు సాక్ష్యాల బలహీనత బయటపడిన సందర్భాలు అనేకం. సుప్రీంకోర్టు కొన్ని సందర్భాల్లో ఈడీ అధికార దుర్వినియోగంపై తీవ్ర వ్యాఖ్యలు చేసింది. అయినప్పటికీ, విచారణ సంస్థల రాజకీయ వినియోగంపై కేంద్ర ప్రభుత్వం ఎప్పుడూ ఆత్మపరిశీలన చేయలేదు. ఆ దర్యాప్తు సంస్థలు కూడా తమ లోపాలను సరిదిద్దుకోలేదు.
బీజేపీకి దగ్గరగా ఉన్న బాబాలు, మత

### అభిప్రాయం

గురువుల వ్యవహారాలు కూడా దేశంలో చట్టవ్యవస్థపై ప్రజల నమ్మకాన్ని దెబ్బతీశాయి. గుర్మీత్ రామ్ రహీమ్ సింగ్‌పై అత్యాచారం, హత్య కేసుల్లో శిక్ష పడినా ఎన్నికల సమయంలో వరుస పరోళ్లు రావడం తీవ్ర విమర్శలకు దారి తీసింది. ఆసారాం బాపూ కేసులో కూడా అనుచర వర్గం రాజకీయ ప్రభావం చూపిందన్న ఆరోపణలు వచ్చాయి. నిత్యానంద దేశం విడిచి పారిపోయినా అతని సామ్రాజ్యం కొనసాగడం విచిత్రంగా మారింది. “బాబా రాజకీయాలు” ఇప్పుడు ఓటు బ్యాంకు రాజకీయాలుగా మారిపోయాయి.
ఈ పరిస్థితి కేవలం ఒక (బీజేపీ) పార్టీకి మాత్రమే సంబంధించినదే కాదు. భారత ప్రజాస్వామ్య భవిష్యత్తుకు సంబంధించినది. విచారణ సంస్థలు ప్రభుత్వానికి సేవకులుగా మారితే రాజ్యాంగం బలహీనపడుతుంది. న్యాయం ఆలస్యం కావడం మాత్రమే కాదు, న్యాయం రాజకీయ బందీగా మారుతుంది. ఒకప్పుడు “దేశద్రోహి”, “అవినీతిపరుడు” అని పిలిచిన వ్యక్తి బీజేపీలో చేరగానే “దేశభక్తుడు” అవుతుంటే ప్రజలు చట్టాన్ని ఎలా నమ్మాలి? ఇదే ప్రశ్న ఇప్పుడు దేశాన్ని వెంటాడుతోంది.

**డాక్టర్.కోలాహలం రామ్ కిశోర్.**

# రైతులారా వరి కొయ్యలను తగులబెట్టకండి

## పర్యావరణాన్ని కాపాడండి

వాస్తవం : శంకరపట్నం

వరి కొయ్యలను తగులబెట్టినటువంటి వ్యవసాయ క్షేత్రాలను మంగళవారం హుజురాబాద్ బీసీ జేఏసీ ఆధ్వర్యంలో బీసీ నాయకులు సందర్శించారు. ఈ సందర్భంగా బీసీ జేఏసీ గౌరవాధ్యక్షుడు చందుపట్ల జనార్దన్, అధ్యక్షుడు సందేల వెంకన్న మాట్లాడుతూ కొంతమంది రైతులు అవగాహన లేకుండా తమ వ్యవసాయ క్షేత్రాలలోని వరి కొయ్యలను తగడపెట్టడం వల్ల వివిధ ప్రాంతాలలో వరి ధాన్యాలు అగ్ని జ్వాలలకు ఆహుతై తాము పండించిన పంట బూడిద పాలు అయ్యిందని అనేకమంది రైతులు కన్నీరు పెట్టుకోవడం తమ హృదయాలను ఎంతో కలచివేసిందని బీసీ జేఏసీ నాయకులు తమ ఆవేదనను వ్యక్తం చేశారు. వ్యవసాయ అధికారులు గ్రామీణ ప్రాంతాలలోని రైతులకు వరి కొయ్యలను తగులు పెట్టడం వలన వ్యవసాయ భూములు నిస్సారంగా మారడమే కాకుండా పర్యావరణం దెబ్బతింటుందని తగు శిక్షణను ఇవ్వవలసిన అవసరం ఉందని పేర్కొంటూ రైతులలో అవగాహన పెంపొందించి వరి పొలంలో వరి కొయ్యలను మురగబెట్టడం వలన భూమి సారవంతంగా మారి అధిక దిగుబడి రావడానికి అవ



కాశం ఉంటుందని రైతులలో అవగాహన కల్పించవలసిన బాధ్యత సంబంధిత వ్యవసాయ అధికారుల పైన ఉందని వారు సూచించారు. అదేవిధంగా విద్యావంతులైనటువంటి రైతులు తమ తమ గ్రామాలలోని రైతులకు వరి కొయ్యలను తగలబెట్టడం వలన కలిగేటువంటి దుష్పరిణామాలను తెలియపరచి పర్యావరణాన్ని కాపాడవలసినటువంటి బాధ్యత వారి పైన ఉందని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ ప్రధాన కార్యదర్శులు చిలుక మారి శ్రీనివాస్, ఇప్పకాయల సాగర్, బీసీ నాయకులు మావు నూరి ప్రవీణ్, కుమార్ పంజాల, వెంకటేశ్వర్లు, నడిగోటి రమేష్ , చిట్యాల భాను, కలకోటి శ్రీనివాస్, ములుగు సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారులకు ఘన సన్మానం



వాస్తవం : మద్దూరు

మద్దూరు మండలం నర్సాయపల్లి గ్రామ పంచాయతీలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం పురస్కరించుకొని మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు, గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో ఉద్యమకారుల సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ ఎంపీపీ బద్దీపడిగే కృష్ణా రెడ్డి గ్రామంలోని 12 మంది తెలంగాణ ఉద్యమకారులకు శాలువా కప్పి సత్కరించారు.గోలిపల్లి నర్సిరెడ్డి, దేవరాజుల చంద్రయ్య, సింగరబోయిన నర్సిహ్ములు, దొప్ప బాల కిషన్, చల్ల ఉపేందర్ రెడ్డి, బద్దీపడిగే వెంకట్ రెడ్డి, ముస్త్యాల ఎల్లయ్య, మాజీ సర్పంచ్ తౌటి రాములు,కల్వకుంట్ల కనకయ్య, తలారి ఎల్లయ్య, చింతల నర్సయ్య,పోలోజు శ్యామ్ సుందర్,రాగుల పోషయ్య,దొప్ప రాములవ్వ.ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో ఉద్యమకారుల త్యాగాలు మరువలేనివని,వారి స్ఫూర్తితో యువత ముందుకు సాగాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు తౌటి యాదగిరి, వార్డ సభ్యులు చింతల కావేరి-సాయి, పోతుగంటి విజయ, ముస్త్యాల గీత మహేందర్, రాగుల బాల నర్సయ్య,దొప్ప కిషన్,చల్ల సంతోష్ రెడ్డి,పార్టీ కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీలో జెండా ఎగురవేసి, అమరవీరులకు ఘన నివాళి

## అమరవీరుల త్యాగాలు చిర స్మరణీయం అంతర్గాం తహసిల్దార్ పడాల వరప్రసాదరావు, మండల ప్రజా పరిషత్ అధికారి గాంభిరావుపేట తిరుపతి

వాస్తవం : రామగుండం రూరల్

పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం అంతర్గాం మండలం మండల కేంద్రంలోని అంతర్గాం రెవెన్యూ, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర అవతరణదినోత్సవాన్ని పురస్కరించుకుని అంతర్గాం మండల కేంద్రంలోని రెవెన్యూ కార్యాలయం, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జెండా ఎగరవేయడం జరిగింది. రెవెన్యూ కార్యాలయం, మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద తెలంగాణ అమరవీరులకు ఘనంగానివాళులర్పించారు.అలాగే వారిత్యాగాలను స్మరించుకున్నారు.అలాగే రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న అంతర్గాంనాయకులు,అధికారులు,ప్రజాప్రతినిధులతో కలిసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అంతర్గాం తహసిల్దార్ పడాల వరప్రసాదరావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన వెనుక విద్యార్థులు, యువత, ప్రజల త్యాగాలు, ఉద్యమ స్ఫూర్తి ఉన్నాయని అన్నారు. తెలంగాణ కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరుల సేవలు, త్యాగాలు ఎప్పటికీ మరువలేనివని పేర్కొన్నారు. వారి ఆశయాలకు అనుగుణంగా ప్రజా సంక్షేమం, సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా



ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తూ ముందుకు సాగుతోందని, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తోందని అంతర్గాం తహసిల్దార్ పడాల వరప్రసాదరావు, మండల ప్రజాపరిషత్ అధికారి గాంభీరావుపేట తిరుపతి అన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అంతర్గాం తహసిల్దార్ పడాల వరప్రసాదరావు, మండల ప్రజా పరిషత్ అధికారి గాంధీరావుపేట తిరుపతి, ఎంపీ ఓ బైరి వేణు మాధవ్, డిప్యూటీ తహసిల్దార్ ఎం తిరుపతి, గిర్దావర్లు గుంట రమేష్, జిపిఓల జిల్లా అధ్యక్షులు మద్రి శంకర్ స్వామి, రెవెన్యూ సిబ్బంది, మండల ప్రజా పరిషత్ సిబ్బంది, పోలీస్ శాఖ, తదితరులు పాల్గొన్నారు.

# ముదిరాజ్ కులస్తులను బిసి-డి నుండి ఏకు మార్చాలి



## మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ ముదిరాజ్

వాస్తవం : గోదావరిఖని

తెలంగాణ రాష్ట్రంలోని ముదిరాజ్ కులస్తులను బిసి-డి నుండి బిసి ఏ కు మార్చాలని శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ ముదిరాజ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన కుల గణనలో రాష్ట్రంలోనే అత్యధిక జనాభా కలిగి వెనుకబడిన జాతిగా ప్రభుత్వమే గుర్తించిందని ఎన్నికలలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలలో భాగంగా బీసీడీ నుంచి ముదిరాజులను బిసి ఏలోకి మార్చాలని కోరారు. జూన్ 2ను పురస్కరించుకొని ఆసిఫాబాద్ పర్యటనకు వెళ్లి తిరిగి రామగుండం ఎన్ టి పి సి జ్యోతి పవన్ లో ఆగి ముఖ్య నాయకులతో మాట్లాడుతూ.. రాబోయే రోజుల్లో ముదిరాజ్ కులస్తులను విద్యావంతులను ఏకం చేసేందుకు ప్రత్యేక సమావేశాలు నిర్వహించి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని బండ ప్రకాష్ పేర్కొన్నారు ఈ సందర్భంగా బండ ప్రకాష్ ముదిరాజ్ ను రామగుండం నాయకులు ఆత్మీయంగా శాలువా బొకే తో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు బల్ల సత్తయ్య, పిల్లి శివయ్య, మచ్చ శాఖ రాష్ట్ర నాయకులు సోమన్న, జిల్లా నాయకులు పిడుగు కృష్ణ ముదిరాజ్, దబ్బెట శంకర్ ముదిరాజ్ అప్పరాజు ప్రభాకర్ ముదిరాజ్ గొలుసు జ్యోతి నాగరాజు ముదిరాజ్ మంద రాజేష్ రాజు ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాష్ట్ర అవతరణ దినోత్సవం

## పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

వాస్తవం : సిరిసిల్ల

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు.రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు.జాతీయ జెండాను జిల్లా అధ్యక్షులు సంగీత శ్రీనివాస్ జాతీయ జెండా ఎగురవేశారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా గాంధీ ఆశీస్సులతో కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నేతృత్వంలో సామాజిక న్యాయం, సంక్షేమ పథకాలతో అభివృద్ధి ముందుకు సాగుతుందని ఆది శ్రీనివాస్ వెల్లడించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షు




లు సంగీత శ్రీనివాస్, గ్రంథాలయ సంస్థ జిల్లా అధ్యక్షులు నాగుల సత్యనారాయణ గౌడ్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ప్రకాష్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ స్వరూప రెడ్డి,పార్టీ ప్రజా ప్రతినిధులు,నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

## వెంకట్రావు పల్లె గ్రామ సర్పంచ్ కుల్ల పావని యాకాంతం

వాస్తవం : వర్ధన్నపేట
తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని వర్ధన్నపేట మండలంలోని వెంకట్రావుపల్లె గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామ సర్పంచ్ కుల్ల పావని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం తెలంగాణ అమరవీరుల పోరాట స్ఫూర్తిని స్మరించుకున్నారు సందర్భంగా కుల్లపావని, యాకాంతంమాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం దశాబ్దాల పాటు సాగిన ప్రజల ఆకాంక్షను నెరవేర్చడంలో కాంగ్రెస్ పార్టీ కీలక పాత్ర పోషించిందన్నారు. 60 ఏళ్ల తెలంగాణ ప్రజల కలను సాకారం చేసిన సోనియా గాంధీ నాయకత్వాన్ని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు.ప్రస్తుతం రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తోందని తెలిపారు. రైతులు, మహిళలు, యువత, కార్మికులు సహా అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. తెలంగాణను అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి పథంలో నడిపించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలను వెంకట్రావు పల్లె గ్రామ సర్పంచ్ కుల్ల పావని,యాకాంతం గ్రామ ప్రజలకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వెంకట్రావు పల్లె గ్రామ కార్యదర్శి రోజా, ఉపసర్పంచ్ గొలుసుల మహేందర్, గ్రామ వార్డు నెంబర్స్ బండ సరిత, బొల్లం అర్చన శేఖర్, జడ అనిత రాజు, గొట్టం చిరంజీవి, చెన్నా రాజు, బొల్లం కుమారస్వామి, మిట్టపల్లి రమేష్, వివో బొల్లం యాకలక్ష్మి, అంగన్వాడీ టీచర్ చిదుముల్ల సుభద్ర, కముటం సూరయ్య, కారాబార్ చిక్కొండ రాజు, గ్రామపంచాయతీ సిబ్బంది మిట్టపల్లి సాయిలు, వెంగతల రాజేష్ తదితరులు పాల్గొన్నారు.




# మద్దూరులో బీఆర్ఎస్ అవతరణ వేడుకలు



వాస్తవం : మద్దూరు
తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని మద్దూరు మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు.మండల పార్టీ అధ్యక్షుడు మేక సంతోష్ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయం ఎదుట గులాబీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అలుపెరగని పోరాటం చేసి అమరులైన వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా మేక సంతోష్ మాట్లాడుతూ ఉద్యమ అమరవీరుల త్యాగాలు వెలకట్టలేనివన్నారు. కేసీఆర్ నాయకత్వంలో సాధించుకున్న తెలంగాణను బంగారు తెలంగాణగా తీర్చిదిద్దుకునే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పిలుపునిచ్చారు. రాష్ట్ర సాధన ఉద్యమ స్ఫూర్తిని కొనసాగిస్తూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా బీఆర్ఎస్ పార్టీ పని చేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దామెర మల్లేషం,పార్టీ మండల నాయకులు, ప్రజాప్రతినిధులు, మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు,వివిధ గ్రామాల శాఖ అధ్యక్షులు,మహిళా నాయకురాళ్లు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు.

# అమరవీరుల స్తూపం వద్ద నివాళులు అర్పించిన కళాకారులు

వాస్తవం : వేములవాడ
తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వేములవాడ పట్టణంలోని అమరవీరుల స్తూపం వద్ద మంగళవారం కళాకారులు అందరు కలిసి నివాళులు అర్పించారు.అనంతరం తెలంగాణ ఉద్యమకారుల ఫోరం కళాకారుల విభాగం రాష్ట్ర కన్వీనర్ కళా తపస్వి యెల్ల పోశెట్టి మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్ర మలిదశ రాష్ట్ర సాధనలో కళాకారుల ఉద్యమకారుల పాత్ర మరువలేనిదని గుర్తు చేశారు.ముందుగా కళాకారులు ఉద్యమ గీతాలను ఆలపించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉద్యమకారుల నాయకులు బొజ్జ కనకయ్య, కళాకారుల విభాగం న్యాయ సలహాదారులు నేరెళ్ల తిరుమల్ గౌడ్, ఉత్తర తెలంగాణ కళాకారుల విభాగం కోఆర్డినేటర్ బొద్దు రాములు, దక్షిణ తెలంగాణ కోఆర్డినేటర్ వెన్నమల్ల వెంకటేష్, తెలంగాణ ఉద్యమ సీనియర్ నాయకులు మాదాడి గజానంద రావు, వికుర్తి లక్ష్మీ నారాయణ, పొత్తూరి తినిల్ కుమార్, ఉద్యమ నాయకురాలు రాజేశ్వరి, రాజన్న సిరిసిల్ల జిల్లా కళాకారుల విభాగం అధ్యక్షులు వరాల దేవయ్య, తిరుపతి, పంజాల వెంకటేశ్వర్లు, ఉద్యమ కళాకారుల సీనియర్ నాయకులు గాజర్ల బుగ్గయ్య, పూదూరి సంజీవ్, జెడిగే రవి, సిరిసిల్ల రమేష్, బాలు, కళాకారుల విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి మనవాడ లక్ష్మీనారాయణ, హన్మకొండ జిల్లా కళాకారుల విభాగం అధ్యక్షులు నాగుల సుధాకర్, రాజన్న సిరిసిల్ల జిల్లా ఉపాధ్యక్షులు ఆదేపు చందు, బోయినపల్లి మండల అధ్యక్షులు ముగిలోజీ లక్ష్మీరాజం, ప్రధాన కార్యదర్శి వెల్ల వెంకట నరసింహులు, చందుర్తి మండల అధ్యక్షులు దొంగరి లక్ష్మీరాజం, తదితర కళాకారులు పాల్గొన్నారు.



# అమరవీరులకు నివాళులు



## బాధిత కుటుంబాలకు పరామర్శ టీఆర్పీ జిల్లా అధ్యక్షుడు రవి పటేల్

వాస్తవం : భూపాలపల్లి
తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా టీఆర్పీ జిల్లా అధ్యక్షుడు రవి పటేల్ భూపాలపల్లి అంబేద్కర్ సెంటర్‌లోని అమరవీరుల స్తూపానికి, తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య జయశంకర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి చేయాలని కోరారు. సామాజిక తెలంగాణ సాధన కోసం టీఆర్పీ ప్రజా సమస్యలపై పోరాటం కొనసాగిస్తుందని తెలిపారు. తర్వాత నియోజకవర్గంలోని కొంపల్లి, నాచారం, కాసింపల్లి గ్రామాల్లో ఇటీవల మరణించిన పలువురు కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాలకు పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు గండు కరుణాకర్, ఇనుగాల ప్రణీత్, మామిడి శ్రీకాంత్, శ్రీపతి భద్రయ్య పాల్గొన్నారు.

# సంక్షేమం,అభివృద్ధిలో తెలంగాణ దేశానికి ఆదర్శం

## ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస్ రెడ్డి

వాస్తవం : భూపాలపల్లి
భూపాలపల్లి ఐడీఓసీ కార్యాలయంలో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. అమరవీరులకు నివాళులర్పించిన అనంతరం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. ప్రజా ప్రభుత్వం సంక్షోభంలో ఉన్న రాష్ట్రాన్ని సంక్షేమం, అభివృద్ధి దిశగా నడిపిస్తోందని ఆయన పేర్కొన్నారు. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలో విజన్--2047 లక్ష్యంగా పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్నామని తెలిపారు. భూ భారతి చట్టం, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, రైతు బీమా, మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణం, రూ.500 గ్యాస్ సిలిండర్, కొత్త రేషన్ కార్డులు, గృహజ్యోతి ఉచిత విద్యుత్, ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా, మహిళా సంఘాల సాధికారత, రాజీవ్ ఆరోగ్యశ్రీ, రాజీవ్ యువ వికాసం వంటి పథకాల ద్వారా ప్రజలకు నేరుగా లబ్ధి చేకూరుతోందన్నారు. జిల్లాలో రైతు రుణమాఫీ, ధాన్యం కొనుగోలు, మహిళా స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు లింకేజీలు, విద్యా-వైద్య రంగాల అభివృద్ధి, అంగన్వాడీ కేంద్రాల ఆధునీకరణ, దివ్యాంగుల సంక్షేమం వంటి కార్యక్రమాలు విజయవంతంగా అమలవుతున్నాయని వివరించారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ సంకీర్త్, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.







# వర్ధన్నపేటలో ఎమ్మెల్యే కే.ఆర్. నాగరాజు జాతీయ జెండా ఆవిష్కరణ

వాస్తవం : వర్ధన్నపేట

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని నేడు వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించిన గౌరవ వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం అనేది ఎన్నో ఏళ్ల ఉద్యమాలు, త్యాగాలు, ఆకాంక్షలు, అమరవీరుల బలిదానాల ఫలితమని పేర్కొన్నారు. ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం పోరాడిన ఉద్యమకారులు, విద్యార్థులు, ఉద్యోగులు, మేధావులు మరియు అమరవీరుల త్యాగాలను తెలంగాణ సమాజం ఎప్పటికీ మరువదని అన్నారు తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి అన్ని రంగాల్లో పురోగతి సాధిస్తూ దేశంలోనే ప్రత్యేక గుర్తింపు పొందిందని తెలిపారు. రాష్ట్ర ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రస్తుతం ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పారదర్శక పాలన, ప్రజా సంక్షేమం, అభివృద్ధి లక్ష్యాలతో ముందుకు సాగుతోందని అన్నారు ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీల అమలుకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలి



పారు. ముఖ్యంగా రైతులు, మహిళలు, యువత, విద్యార్థులు, కార్మికులు, పేద మరియు మధ్యతరగతి కుటుంబాల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక కీలక నిర్ణయాలు తీసుకుంటోందని పేర్కొన్నారు. మహాలక్ష్మి, రైతు భరోసా, గృహ జ్యోతి, ఇందిరమ్మ ఇళ్లు, ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాల ద్వారా ప్రజల జీవితాల్లో సానుకూల మార్పులు తీసుకురావడానికి ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు ప్రజా పాలన కార్యక్రమం ద్వారా ప్రభుత్వాన్ని ప్రజలకు మరింత చేరువ చేసి, ప్రతి అర్హుడికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందేలా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. గ్రామాలు, పట్టణాల్లో మౌలిక వసతుల కల్పన, రోడ్లు, తాగునీరు, విద్య, వైద్యం, సాగునీటి రంగాలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తూ అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేస్తున్నారని పేర్కొన్నారు రాష్ట్రంలో పెట్టుబడులను ఆకర్షించడం, ఉపాధి అవకాశాలు పెంచడం, యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం, పారిశ్రామికాభివృద్ధిని ప్రోత్సహించడం వంటి అంశాల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దూరదృష్టితో ముందుకు సాగుతున్నారని ఎమ్మెల్యే నాగరాజు తెలిపారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా "ప్రజల ప్రభుత్వం"గా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని, తెలంగాణను దేశంలోనే అగ్రగామి రాష్ట్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు పేర్కొన్నారు తెలంగాణ కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులకు ఘన నివాళులర్పిస్తూ, రాష్ట్ర సాధన కోసం పోరాడిన ప్రతి ఉద్యమకారుడికి కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వర్ధన్నపేట నియోజకవర్గ మరియు రాష్ట్ర ప్రజలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అధికారులు, యువజన నాయకులు, మహిళా నాయకులు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉద్యమకారుల ర్యాలీ విజయవంతం

## క్యాంపు ఆఫీసులో వినతిపత్రం ఇచ్చిన జేఏసీ నాయకులు

వాస్తవం : హుస్నాబాద్

జూన్ 2 తెలంగాణ అవతరణ దినోత్సవం సందర్భంగా మంగళవారం రోజున హుస్నాబాద్ నియోజకవర్గ జేఏసీ ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమకారుల ర్యాలీ కొంత ఉద్రిక్త వాతావరణం మధ్య విజయవంతమైంది. అంబేద్కర్ చౌరస్తా నుండి క్యాంప్ ఆఫీస్ వద్దకు ర్యాలీగా వస్తున్న క్రమంలో క్యాంపు కార్యాలయానికి చేరుకునే సమయంలో లోపలికి వెళ్లకుండా భారీ కేడ్లు పెట్టి పోలీసులు అడ్డుకున్నారు. దీంతో గంట వరకు ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది. ప్లకార్డులు ప్రదర్శిస్తూ నినాదాలు చేయడంతో లోపలికి వెళ్లడానికి అనుమతించాలని కోరారు. చాలా సేపటి తర్వాత కొంతమంది ప్రముఖులను లోపలి అనుమతించారు. దీంతో జేఏసీ నాయకులు మాట్లాడుతూ... తెలంగాణ అవతరణ దినోత్సవము రోజున మంత్రి పొన్నం ప్రభాకర్ కు ఉద్యమకారుల సమస్యలపై వినతిపత్రం ఇవ్వడానికి వెళితే అడ్డుకోవడం అంటే ఉద్యమకారులను అవమానించేడ మేనని జేఏసీ మండి పడ్డారు. మంత్రి క్యాంపు ఆఫీస్ లో లేనప్పటికీ ఓ ఎస్ డి కి వినతిపత్రం ఇచ్చామన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యమకారుల గుర్తింపు కమిటీని ఏర్పాటు చేయడాన్ని హుస్నాబాద్ నియోజకవర్గ ఉద్యమకారులు హర్షం వ్యక్తం చేశారు. అయితే ఆ కమిటీ కేవలం రాజకీయ కమిటీ లాగా ఉండడం వల్ల సమగ్రంగా లేదని,



అందులో ఉద్యమ సంస్థల ముఖ్యులను , మేధావులను చేర్చాలని, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ జూన్ 2 న మంత్రి పొన్నం ప్రభాకర్ కు వినతి పత్రం ఇవ్వడానికి నియోజక వర్గం లోని ఉద్యమకారులందరూ రాజకీయ పార్టీలకతీతంగా , ఉద్యమ సంస్థలు, ఉద్యోగ ఉపాధ్యాయ, రిటైర్డ్ ఉద్యోగులు, విద్యార్థి, యువజన, కర్షక , కార్మిక, జర్నలిస్టుల, వివిధ వృత్తి సంఘాల ఉద్యమకారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జేఏసీ హుస్నాబాద్ నియోజక వర్గ కన్వీనర్ కవ్వ లక్ష్మారెడ్డి మాట్లాడుతూ... ఉద్యమ కమిటీలో రిటైర్డ్ జడ్జి లేదా ఐఏఎస్ , ఐపీఎస్ లను కమిటీ లో సభ్యులుగా చేర్చి విస్తరించడం ద్వారా సమగ్రంగా ఉంటుందని,కేసులకు సంబంధం లేకుండా నిక్కార్సైన ఉద్యమ కారులను గుర్తించాలన్నారు. జేఏసీ హుస్నాబాద్ నియోజకవర్గం కో కన్వీనర్ మేకల వీరన్న యాదవ్ మాట్లాడుతూ.... ఉద్యమకారులకు 250 గజాల ఇండ్ల స్థలాలు, రూ.25 వేల పెన్షన్, ఉచిత విద్య, వైద్యం, ఉచిత ఆర్టీసీ ప్రయాణం అందించాలని, ఉద్యోగ అవకాశాలు కోల్పోయిన వారికి వయస్సుతో సంబంధం లేకుండా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు.జేఏసీ కో కన్వీనర్ ద్యాగల సారయ్య మాట్లాడుతూ... ఉద్యమకారుల సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ జనసభ, తెలంగాణ ప్రజాఫ్రంట్ ప్రజాసంఘాల ప్రతినిధులు బీఆర్ఎస్, సీపీఐ, బీఎస్పీ , అంబేద్కర్ సంఘాల ఉద్యమకారులు పాల్గొన్నారు. కోయడ కొమురయ్య, సుధీర్ బాబు,అన్వర్ , వంగ వెంకట్రాంరెడ్డి,ఐలెని మల్లికార్జు నరెడ్డి, ఎడబోయిన తిరుపతి రెడ్డి, గడిపే మల్లేష్,అందే స్వామి,గాదెపాక రవీందర్, జగదీశ్వర్, కొంరెల్లి, బత్తుల చంద్రమౌళి, గడిపే కొమురయ్య, పెట్టెం కుమారస్వామి, రాంచంద్రం,మాట్ల వెంకటస్వామి,కన్నోజు రామకృష్ణ, బండి రమణ రెడ్డి, భూక్యా మంగ,లావుడ్యా మానస,సూరంపల్లి పరుశురాం,ఇల్లందుల లక్ష్మణ్ గౌడ్, బుర్ర పరుశరాములు గౌడ్, చెప్యాల ప్రకాశ్, వేముల జగదీశ్, అందె స్వామి, మెతుకు కొమురయ్య, ఐలేని సంజీవరెడ్డి, గూడెం లక్ష్మి,పచ్చిమట్ల రవీందర్ గౌడ్, చిత్తారి శ్రీనివాస్, తొందూరి ఎల్లయ్య, అబ్బరబోయిన రవీందర్, నాంపల్లి సమ్మయ్య, వికాస్ యాదవ్, హరీష్ ,కొండల్ రెడ్డి, కండె సుధాకర్,ప్రభాకర్ రెడ్డి, రాజలింగం నాయక్, బుర్ర శ్రీనివాస్ గౌడ్, అశోక్ బాబు, కవ్వ వెంకట్రాంరెడ్డి, శ్యామ్ గౌడ్, చక్రపాణి, గీకురు రవీందర్, భాస్కర్ నాయక్,ప్రవీణ్, కళ్లెం లక్ష్మణ్, దొంతరాబోయిన శ్రీనివాస్, అరవింద్ గౌడ్,గద్దల రమేష్,బండి పుష్ప, స్వరూప,రజని, ఎల్లవ్వ, పత్తేమ్ రమేష్, శ్రీనివాస్, బూర వెంకన్న, లక్ష్మణ్ నాయక్ ,తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం

వాస్తవం : వేములవాడ

ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని వేములవాడ మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, అమరవీరులకు నివాళులర్పించారు.ఈ సందర్భంగా పుల్కం రాజు మాట్లాడుతూ....సకల జనుల ఆకాంక్షలు, సుదీర్ఘ పోరాటాల ఫలితంగా ఏర్పడిన తెలంగాణను ఇచ్చిన ఘనత కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీదేనని కొనియాడారు. 2014 జూన్ 2న ఆవిర్భవించిన తెలంగాణ రాష్ట్రం, ప్రతి ఏటా ఎంతో వైభవంగా ఉత్సవాలు జరుపుకుంటోందని గుర్తుచేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతే ఉద్యమ



కారులకు నిజమైన గుర్తింపు, గౌరవం దక్కాయని పేర్కొన్నారు. ప్రస్తుత ప్రజా పాలనలో పేద ప్రజల సంక్షేమం కోసం ఇందిరమ్మ ఇళ్లు, సన్నబియ్యం పంపిణీ, ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి అనేక ప్రజాకర్షక పథకాలను విజయవంతంగా అమలు చేస్తున్నామని వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో సస్యశ్యామలం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ?ఈ వేడుకల్లో మున్సిపల్ వైస్ చైర్మన్ నరాల శేఖర్, మున్సిపల్ కమిషనర్ లోకేష్, స్థానిక కౌన్సిలర్ లు, కో-ఆప్షన్ సభ్యులు, వివిధ రాజకీయ పార్టీల ముఖ్య నాయకులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# త్వరలోనే తెలంగాణ ఉద్యమకారులకు గుర్తింపు

### తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో మంత్రి పొన్నం
### క్యాంపు కార్యాలయంలో జెండా ఎగరేసి అమరవీరులకు నివాళులు



వాస్తవం : హుస్నాబాద్

త్వరలోనే తెలంగాణ ఉద్యమకారులకు గుర్తింపు లభించేలా గౌరవించేలా చేసుకుంటామని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. జూన్ 2 తెలంగాణ అవతరణ దినోత్సవం సందర్భంగా పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జాతీయ జెండా ఎగరేసి అనంతరం తెలంగాణ అమరవీరులకు నివాళులు అర్పించారు. హుస్నాబాద్ అంబేద్కర్ చౌరస్తా వద్ద జరిగిన రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు. రాష్ట్ర ప్రజలకు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ఆర్టికల్ 3 ద్వారా తెలంగాణ ఏర్పడిందని, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు యూపీఏ చైర్మన్ సోనియాగాంధీ అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ మరియు మిత్రపక్షాలు కలిసి తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఉద్యమాన్ని గౌరవిస్తూ రాష్ట్ర ఏర్పాటు జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి రాజకీయ పార్టీలకతీతంగా కృషి చేయాలని ఆకాంక్షించారు. ప్రజలకు లబ్ది చేకూరే విధంగా ప్రభుత్వ కార్యక్రమాలు కొనసాగుతుంటాయని తొలి, మలిదశ తెలంగాణ ఉద్యమకారులకు అమరుల కమిటీ నివాళులర్పిస్తుంది అన్నారు. త్వరలోనే తెలంగాణ ఉద్యమకారులకు గుర్తింపు లభించేలా వారిని గుర్తించి గౌరవించుకుంటామని ఈ సందర్భంగా వెల్లడించారు. తెలంగాణ సర్వతోముఖాభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం సహకారం తీసుకొని తెలంగాణ ప్రజల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందన్నారు.

# దశదిన కార్యక్రమంలో పాల్గొన్న రామగిరి మండల కాంగ్రెస్ నాయకులు



వాస్తవం : రామగిరి

రామగిరి మండలం చెందనాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యేరవెల్లి పురుషోత్తం రావు తల్లి లక్ష్మీకాంతమ్మ దశదిన కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆమె చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ప్రధాన కార్యదర్శి తోట చంద్రయ్య పటేల్,మాజీ జెడ్పీటీసీ గంట వెంకటరమణారెడ్డి,డీసీసీ కార్యదర్శి బుద్దార్థి బుచ్చయ్య పటేల్.మాజీ ఎంపీటీసీ ముస్త్యాల శ్రీనివాస్,సుందిళ్ల గ్రామ సర్పంచ్ మస్కుల నరేందర్ రెడ్డి,రామగిరి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మోత్కూరి అవినాష్ గౌడ్,ముస్త్యాల మాజీ సర్పంచ్ రామగిరి లావణ్య-నాగరాజు దంపతులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొని మృతురాలికి నివాళులర్పించారు. మృతురాలి ఆత్మకు శాంతి చేకూరాలని,కుటుంబ సభ్యులకు మనోధైర్యం ప్రసాదించాలని నాయకులు ప్రార్థించారు.

# తెలంగాణ తల్లి సోనియా గాంధీ నిర్ణయంతోనే రాష్ట్ర కల సాకారం

### తెలంగాణ గళాన్ని ఢిల్లీకి వినిపించిన ఉద్యమ నేత..నేడు అభివృద్ధికి దిక్సూచి దుద్దిళ్ల శ్రీధర్ బాబు
### బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్



వాస్తవం : రామగిరి

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని రామగిరి మండలం నాగేపల్లి ఎక్స్‌రోడ్ వద్ద కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు తీగల సదయ్య ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన అనేది అమరవీరుల త్యాగాలు,విద్యార్థుల ఉద్యమాలు, ప్రజల సుదీర్ఘ పోరాటాల ఫలితమని అన్నారు. తెలంగాణ ప్రజల దశాబ్దాల ఆకాంక్షను గుర్తించి ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయమే తెలంగాణ ఆవిర్భావానికి కారణమైందని పేర్కొన్నారు.అందుకే తెలంగాణ ప్రజలు ఆమెను గౌరవంగా "తెలంగాణ తల్లి" గా అభివర్ణిస్తారని అన్నారు.తెలంగాణ ఉద్యమ కాలం నుంచే మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం అంకితభావంతో పనిచేశారని కొనియాడారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలను పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకెళ్లడంలో,రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియకు బలమైన మద్దతు అందించడంలో ఆయన కీలక పాత్ర పోషించారని తెలిపారు.రాష్ట్రం ఏర్పడిన అనంతరం కూడా మంథని నియోజకవర్గ అభివృద్ధితో పాటు తెలంగాణ పురోగతి కోసం శ్రీధర్ బాబు నిరంతరం కృషి చేస్తున్నారని, యువత ఉపాధి,విద్య,పారిశ్రామిక అభివృద్ధి,సంక్షేమ రంగాల్లో ఆయన సేవలు ప్రశంసనీయమని అన్నారు.తెలంగాణ సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరుల త్యాగాలను ఎల్లప్పుడూ స్మరించుకుంటూ,వారి ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తొట్ల తిరుపతి యాదవ్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి ఎల్ల రామ్మూర్తి, మాజీ సర్పంచ్ తీగల సమ్మయ్య,ఎరుకల బాబురావు,సర్పంచ్ కొండవేన దివ్య సుధాకర్, ఉప సర్పంచ్ యసం సతీష్,కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు వేగోళపుసంతోష్ వార్డ్ మెంబర్స్ భద్రపు శ్రీనివాస్,తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొనడం జరిగింది.

# రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహణ



వాస్తవం : భూపాలపల్లి

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పీ ప్రత్యేక అధికారి, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ జిల్లా ప్రజలకు రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ, జిల్లాను అభివృద్ధిలో ఆదర్శంగా నిలిపేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. జిల్లా అభివృద్ధి, ప్రజలకు మెరుగైన సేవలందించడంలో పరిపాలనా యంత్రాంగం సమిష్టిగా కృషి చేయాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ, ఇన్‌చార్జి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

### జాతీయ జెండాను ఆవిష్కరించిన ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్
### లబ్ధిదారులకు పథకాలు పంపిణీ
### అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు



వాస్తవం : రాజన్న సిరిసిల్ల ప్రతినిధి

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను వైభవంగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను జిల్లా పోలీస్ భవన్ సమీపంలోని పరేడ్ గ్రౌండ్ లో మంగళవారం నిర్వహించగా, ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ హాజరయ్యారు. ముందుగా సిరిసిల్లలోని పాత బస్ స్టాండ్ సమీపంలోని తెలంగాణ అమరవీరుల స్తూపం వద్ద ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తదితరులతో కలిసి నివాళులర్పించారు. అనంతరం పరేడ్ గ్రౌండ్ లో జాతీయ జెండాను ప్రభుత్వ విప్ ఆవిష్కరించి పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు.ఈ సందర్భంగా సందేశాన్ని వినిపించారు.అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేశారు.స్టాల్ల పరిశీలన అటవీ శాఖ, డీఆర్డీఏ, పోలీస్ శాఖ, పౌర సంబంధాల శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్లను ప్రభుత్వ విప్, జిల్లా కలెక్టర్, ఎస్పీ పరిశీలించి.. వివరాలు అడిగి తెలుసుకున్నారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా పర్యావరణ ఉత్సవాల కింద అటవీ శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితే, అధికారులు మొక్కలు నాటారు.ఈకార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, అదనపు ఎస్పీ చంద్రయ్య, వేములవాడ ఆర్ డి ఓ కె ఎస్ బీ కుమారి, జిల్లా అడిషనల్ ఎస్పీ చంద్రయ్య, డీఎస్పీ నాగేంద్రాచారి, సిరిసిల్ల తహసిల్దార్ మహేష్ కుమార్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లారెడ్డిపేటలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు



వాస్తవం : ఎల్లారెడ్డిపేట

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం రోజున ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. జెండా పండుగ సందర్భంగా వివిధ ప్రభుత్వ, రాజకీయ, సామాజిక సంస్థల ఆధ్వర్యంలో జాతీయ పతాకాలు, పార్టీ జెండాలను ఆవిష్కరించి రాష్ట్ర ఆవిర్భావాన్ని స్మరించుకున్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వరుస కృష్ణహరి, పట్టణ అధ్యక్షుడు ఎడ్ల సందీప్, సహకార బ్యాంకు చైర్మన్ గుండారం కృష్ణారెడ్డి, మాజీ మైనార్టీ నాయకుడు హసన్, మహిళా నాయకురాళ్లు, ఇతర పార్టీ నాయకులు కలిసి మండల కేంద్రంలో బీఆర్ఎస్ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎల్లారెడ్డిపేట మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ ఎనగందుల నరసింహులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు. అదేవిధంగా బొప్పాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ సబీరా బేగం గౌస్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, అధికారులు జెండా ఎగురవేసి రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. మండలంలోని ఎమ్మార్వో కార్యాలయం, వెటర్నరీ ఆసుపత్రి, ప్రభుత్వ గ్రంథాలయం, ప్రభుత్వ ఆసుపత్రి తదితర ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ తెలంగాణ అనేది కోట్లాది ప్రజల ఆకాంక్షలు, వేలాది మంది అమరుల త్యాగాల ఫలితంగా సాధించబడిన రాష్ట్రం అని పేర్కొన్నారు. రాష్ట్ర సాధనతో పాటు తెలంగాణను దేశానికి ఆదర్శంగా తీర్చిదిద్దిన నాయకుడు మాజీ ముఖ్యమంత్రి ఖ. చంద్రశేఖర రావు అని కొనియాడారు. తెలంగాణ ప్రజల గుండెల్లో కేసీఆర్‌కు ప్రత్యేక స్థానం ఎప్పటికీ నిలిచి ఉంటుందని పేర్కొన్నారు. జూన్ 2 తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎల్లారెడ్డిపేటలో తెలంగాణ తల్లి విగ్రహం వద్ద, తెలంగాణ భవన్‌లో, వివిధ కార్యాలయాల్లో జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు నిర్వహించి రాష్ట్ర ఆవిర్భావాన్ని ఘనంగా స్మరించుకున్నారు.

# అందోల్ లోతెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

## వేడుకల్లో పాల్గొన్న నాయకులు




వాస్తవం : అందోల్

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం పురస్కరించుకొని అందోల్ మండలంలోని గ్రామ గ్రామాల్లో వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. జోగిపేట మున్సిపల్ పరిధిలోని తాసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ మధుకర్ రెడ్డి, మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ కృష్ణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ అధ్యక్షులు డాకూరి వెంకటేశం, టిఆర్ఎస్ కార్యాలయంలో అందోల్ మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్, ఎంపీడీవో కార్యాలయంలో ప్రత్యేక అధికారి రమాదేవి ఆయా ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు, మండల పరిధిలోని ఆయా గ్రామ పంచాయతీలలో గ్రామపంచాయతీ సర్పంచులు, జాతీయ జెండాను ఎగురవేశారు, ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ జగన్ మోహన్ రెడ్డి,మున్సిపల్ కమిషనర్ తిరుపతి ,చైర్మన్ వైస్ చైర్మన్ కృష్ణారెడ్డి చిట్టిబాబు, కౌన్సిలర్లు అరుణ్ కుమార్, అనిల్ కుమార్, పట్లోళ్ల శ్రీనివాస్, దుర్గేష్, సైలేని, మాజీ కౌన్సిలర్లు సురేందర్ గౌడ్ రంగ సురేష్, సత్యం, పిట్ట లక్ష్మణ్, కాంగ్రెస్ నాయకులు నందు, కృష్ణ, తుపాకుల సునీల్, మధు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. అందరూ టిఆర్ఎస్ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ మాట్లాడుతూ కొట్లాడి ప్రాణ త్యాగం చేసి తెచ్చు కొన్న తెలంగాణ పాలన గాడి తప్పుతుందన్నారు, రాష్ట్ర సమగ్రతను కాపాడాలని ఆ నాయకులతో ప్రతిజ్ఞ చేయించారు, ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ సీనియర్ నాయకులు, జైపాల్ రెడ్డి, నారాయణ, లింగన్న గౌడ్ డిపి నాగభూషణం, చాపల వెంకటేశం, బీర్ల శంకర్, నాగరత్నం గౌడ్, సారా శ్రీధర్ కరుణాకర్, తదితరులు పాల్గొన్నారు.

# పశు వైద్యశాల నూతన భవనాలకు నిధులు మంజూరు

## రూ. 1.40 కోట్ల నిధులు మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ



GOVERNMENT OF TELANGANA
ABSTRACT

Animal Husbandry, Dairy Development & Fisheries Department – Construction of new Veterinary Institution buildings at Area Veterinary Hospital, Husnabad of Siddipet District & Area Veterinary Hospital, Mulkanoor of Hanumakonda District – Administrative sanction – Orders – Issued

ANIMAL HUSBANDRY, DAIRY DEVELOPMENT & FISHERIES (AH-I) DEPARTMENT

G.O.Rt.No.36 Dated:02-06-2026.
Read:

From Director (FAC), Veterinary & Animal Husbandry, Hyderabad, Lr.Roc.No.14181/K/K1/2025, Dt: 02.12.2025.

ORDER:

In the circumstances reported by the Director (FAC), Veterinary and Animal Husbandry, Telangana State, Hyderabad in the letter read above, Government hereby accord administrative sanction to utilize the budget of Rs 140.00 lakhs under Head of Account :4403-00-101-25-74-530-531 for construction of the New Veterinary Institution buildings at Area Veterinary Hospital, Husnabad of Siddipet District and Area Veterinary Hospital, Mulkanoor of Hanumakonda District.

2. The Director (FAC), Veterinary and Animal Husbandry, Telangana State, Hyderabad shall take further necessary action accordingly.

3. This order issues with the concurrence of Finance (EBS-II) Department, vide their U.O.No.3753832/162/A2/EBS.II/2026, dated 22.04.2026.

(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF TELANGANA)

Dr.K.ILAMBARITHI
SECRETARY TO GOVERNMENT (FAC)

To
The Director(FAC), Veterinary and Animal Husbandry, Telangana State, Hyderabad.
Copy to:
The P.S. to Chief Secretary to Government.
The P.S. to Secretary to Chief Minister(CR).
The P.S to Deputy Chief Minister, Finance & Planning, Energy Department.
The P.S to Minister, Transport, BC Welfare Department.
The P.S. to Minister, Animal Husbandry Dairy Development and Fisheries Department.
The P.S. to Secretary to Government, Animal Husbandry Dairy Development and Fisheries Department.
The Finance (EBS.II) Department.
Sf/sc.

// FORWARDED:: BY ORDER //

SECTION OFFICER

వాస్తవం : హుస్నాబాద్

సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గంలోని పశువైద్యశాలల నూతన భవన నిర్మాణాలకు రూ. 1.40 కోట్లు నిధులు మంజూరు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో నియోజకవర్గంలో హర్షం వ్యక్తం చేస్తున్నారు. కాగా నిధుల మంజూరుకు సహకరించిన సీఎం రేవంత్ రెడ్డి, పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరికి మంత్రి పొన్నం ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. రాష్ట్ర పశుసంవర్ధక పాడి పరిశ్రమాభివృద్ధి మరియు మత్స్య శాఖ ఆధ్వర్యంలో హుస్నాబాద్ ఏరియా పశువైద్యశాలకు, భీమదేవరపల్లి మండలం ముల్కనూరు పశు వైద్యశాల నూతన భవన నిర్మాణానికి తెలంగాణ ప్రభుత్వం పశుపోషక రైతులకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ఆధునిక సౌకర్యాలతో కూడిన నూతన భవన నిర్మాణాలను చేపట్టడానికి జీవో ఆర్టీ నెంబర్. 36 ద్వారా అధికారిక ఉత్తర్వులు వెలువడ్డాయి. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. ఈ ప్రాంతంలో పశుసంపద అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, పశుపోషక రైతులు తమ పశువులకు నాణ్యమైన వైద్య సేవలు పొందేందుకు ఆధునిక సదుపాయాలతో కూడిన భవన నిర్మాణం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. హుస్నాబాద్ అభివృద్ధికి అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనలో ప్రజా పాలన ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రజల అవసరాలకు అనుగుణంగా మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను తీసుకువస్తామని తెలిపారు.

# అమరుల త్యాగ ఫలమే తెలంగాణ



## జాతీయ పథకాన్ని ఆవిష్కరించిన మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్

వాస్తవం : గోదావరిఖని

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్‌తో కలిసి జాతీయ పతాక ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న 38వ డివిజన్ కార్పొరేటర్ నెలకంటి రాము. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నో త్యాగాల ఫలితంగా 60 సంవత్సరాల పోరాట ఫలితమే ఈరోజు తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయిందన్నారు వందల మంది అమరుల త్యాగ ఫలమే ఈరోజు తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయిందన్నారు తెలంగాణ ఇచ్చిన శ్రీ సోనియా గాంధీ గారికి ప్రత్యేకమైనటువంటి ధన్యవాదాలు తెలుపుతున్నామని గత పాలకులు తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక దీతీం ప్రభుత్వం లక్షల కోట్ల రూపాయలు తెలంగాణ అనే సెంటిమెంట్ ని అడ్డం పెట్టుకొని తెలంగాణలో ఉన్న సంపాదనంతా దోచుకున్నారు తిరిగి తెలంగాణ ఇచ్చిన తెలంగాణ తెచ్చిన కాంగ్రెస్ పార్టీ ఈరోజు సామాజిక తెలంగాణని సాధించుకొని ప్రజలందరికీ న్యాయం చేసిందన్నారు.

# జాతీయ జెండా ఆవిష్కరణ



## 38వ డివిజన్ కార్పొరేటర్ నెలకంటి రాము

వాస్తవం : గోదావరిఖని

ఈరోజు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని 38వ డివిజన్ హనుమాన్ నగర్ లోని వీరాా అడ్డగుంటపల్లి స్కూల్ లో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న 38వ డివిజన్ కార్పొరేటర్ నెలకంటి రాము 10వ డివిజన్ కార్పొరేటర్ అడ్డల గట్టయ్య ఎవీ గోపి స్వప్న రేడియం శీను దాసరి వెంకట తదితరులు పాల్గొన్నారు.

# నంది మేడారం కోర్టులో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



వాస్తవం : ధర్మారం

పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలంనందిమేడారంలోతెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా నందిమేడారం జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ఫస్ట్ క్లాస కం జూనియర్ సివిల్ జడ్జి నంది మేడారం కోర్టులో జూనియర్ సివిల్ జడ్జి శ్రీమతి శ్రీ మట్ట సరిత మేడం జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో అడ్వకేట్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గడ్డం లింగారెడ్డి, ప్రధాన కార్యదర్శి బోట్ల లక్ష్మి నర్సయ్య,జాయింట్ సెక్రెటరీ ఆకారి రాజేశం,ట్రెజరర్ నూనె సత్యనారాయణ,స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రటరీ భీమరపు సంపత్, సీనియర్ న్యాయవాదులు నారా అశోక్ రెడ్డి, వేంపల్లి ప్రకాష్ కోర్టు సిబ్బందిలు పాల్గొన్నారు జరిగినది.

# ఆర్.జీ-3,ఏ.పి.ఏ ఏరియాల్లో ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



వాస్తవం : రామగిరి

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని సింగరేణి సంస్థ రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్టు ఏరియాల ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.కార్యక్రమానికి రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్,అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు ముఖ్య అతిథులుగా హాజరైనారు.వేడుకల్లో భాగంగా ఉదయం రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణం లోని తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద తెలంగాణ అమరవీరులకు పూలతో నివాళులు అర్పించారు. తదుపరి స్థానిక రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణం నుండి జి.యం కార్యాలయం వరకు నిర్వహించిన తెలంగాణ రన్ లో సింగరేణి అధికారులు,కార్మిక సంఘాల నాయకులు,ఉద్యోగులు,సేవా సభ్యులు, అధిక సంఖ్యలో పాల్గొని తెలంగాణ ధూంధాం పాటలతో జానపద గీతాలపై నృత్య ప్రదర్శన చేసి అందరిని ఆకట్టుకున్నారు.జి.ఎం. కార్యాలయంలో ఆర్జీ- 3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్ జాతీయ పతాకావిష్కరణ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.అంతేకాకుండా సాయంత్రం క్రీడా ప్రాంగణంలో నిర్వహించినటువంటి సభా కార్యక్రమంలో భాగంగా ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఆర్.జి.-3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్, ఎపిఎ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు,ఇతర అతిథులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి సభను ప్రారంభించారు.అనంతరం కేక్ కట్ చేసి అందరికీ పంచారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థ తెలంగాణలోనే ముఖ్య భూమిక పోషిస్తుందని, విద్యుత్ అవసరాల నిమిత్తం బొగ్గును వెలికి తీసి సరఫరా చేయడం జరుగుతుందని,తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన 12 సంవత్సరాలలో సింగరేణి సంస్థ ఎంతో అభివృద్ధి సాధించినదని, రాష్ట్ర విద్యుత్ అవసరాల కోసం సోలార్ విద్యుత్ కేంద్రాలను ఏర్పాటు చేసి సంస్థ ఎంతో ముందుకు వెళ్తుందని ఎంతో మంది అమరవీరుల త్యాగ ఫలితంగానే తెలంగాణ వచ్చినదని అన్నారు. అందరికి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.తదుపరి ఏరియాలో ఉత్తమ ఉద్యోగులుగా ఎంపికైన ఉద్యోగులను ఘనంగా సన్మానించారు.గత సంవత్సరం కోల్ ఇండియా స్థాయిలో నిర్వహించిన వివిధ ఆటల పోటీలలో గెలుపొంది పథకాలు సాధించిన ఆర్జీ-3, అడ్రియాల ప్రాజెక్టు ఏరియాల ఉద్యోగులను ఘనంగా సన్మానించారు.తదుపరి ఉత్తమ సేవా సభ్యులకు బహుమతులను అందజేశారు. అనంతరం స్థానిక కళాకారులు తెలంగాణ జానపద గీతాలను ఆలపించారు.అంతేకాకుండా సింగరేణి ఉద్యోగులు,స్థానిక కళాకారులు,వివిధ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు,సేవా సభ్యులు తెలంగాణ జానపద గీతాలపై నృత్యాలను ప్రదర్శించి అందరినీ అలరించారు.జబర్దస్త్ వెంకీ మంకీ టీం సభ్యులు చేసిన సంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆలరించాయి.ఈ కార్యక్రమము లో గుర్తింపు,ప్రాతినిధ్య సంఘాల నాయకులు యం.రామచంద్ర రెడ్డి,కోట రవీందర్ రెడ్డి,అధికారుల సంఘం అధ్యక్షుడు కోల శ్రీనివాస్, ఏరియా ఇంజనీర్లు సుధాకర్ రెడ్డి,యాదయ్య, ఎస్వోటు జిఎంలు బి.వి.సత్య నారాయణ, బండి సత్యనారాయణ,సేవా అధ్యక్షురాలు వెంకట లక్ష్మి నాగేశ్వరరావు,ప్రాజెక్ట్ అధికారులు జె.రాజశేఖర్, ప్రవీణ్ వి ఫాంటింగ్,జి.శంకర్,సివిల్ డిజిఎం రాజేంద్ర కుమార్,పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం,విభాగాధిపతులు బి.టి.మురళీ కృష్ణ, రాజారెడ్డి,ఐలయ్య,సురేఖ,రాజేశ్వరి,లతో పాటు వివిధ గనుల,విభాగాల అధిపతులు, అధికారులు,కార్మిక సంఘాల నాయకులు, ఉద్యోగులు,సేవా సభ్యులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న అడ్మిషన్ల పరంపర



వాస్తవం : మోత్కూర్

మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో ప్రవేశం పొందేందుకు విద్యార్థులు తల్లిదండ్రులు ఉత్సాహం చూపుతున్నారు. మంగళవారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా వచ్చిన పలువురు తల్లిదండ్రులు తమ పిల్లలను బడిలో చేర్చారు. ఈ సందర్భంగా వివిధ గ్రామాల నుండి వచ్చిన విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు దేవినేని అరవింద రాయుడు ప్రవేశపత్రాలను ఇచ్చి బడిలో చేర్చుకున్నారు. ఈ సందర్భంగా ఆయన తల్లిదండ్రులతో మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విలువలతో కూడిన విద్య అందుతుందని ప్రైవేట్ పాఠశాలకు వెళ్లి ఆర్థికంగా నష్టపోవద్దని సూచించారు. ఏ.ఏ.పీ.సి చైర్మన్ దబ్బెటి శైలజ మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా మన జిల్లా పరిషత్ పాఠశాల అద్భుతమైన ఫలితాలు సాధిస్తుందని ఈ సంవత్సరం కూడా 100 పైగా విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని 564 మార్కులతో జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థిని మండల టాపర్ గా నిలిచి త్రిబుల్ ఐటీ బాసరకి ఎంపికయ్యారని తెలిపారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాంప్రసాద్ కే శ్రీనివాస్ డి.వెంకటయ్య రామకృష్ణ ఏ.వెంకటాచారి డి.మంజుల ప్రవీణ్ జి.రవి సుధీర్ కుమార్ జె.రవికుమార్ ఆర్.వెంకటాచారి టి.ఉప్పలయ్య ఎం.జయశ్రీ విమలమ్మ వెంకటేశ్వర్లు ఇ.శంకర్ బి.లింగయ్య వెంకటరమణ అశోక్ శశి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రత్నాపూర్‌లో తెలంగాణ జెండా ఎగరవేసిన సర్పంచ్ పల్లె ప్రతిమ



వాస్తవం : రామగిరి

రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలో మంగళవారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. గ్రామపంచాయతీ ఆవరణలో సర్పంచ్ పల్లె ప్రతిమా పివి రావు జెండాను ఎగరవేశారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ గంగుల సంతోష్, వార్డ్ సభ్యులు పబ్బా స్రవంతి వెంకటేష్,కెక్కర్ల ఉష అశోక్,జక్కుల పద్మ చందన్,కలవేన రవి,ఖండే లక్ష్మీ గట్టయ్య,ఖండే.సాహితీ పోచం, బత్తిని ప్రశాంత్ ,అల్లి రమేష్,పున్నశ్రీ మణి తేజ,జుట్టు యశోద సత్యనారాయణ,బత్తుల రాజమణి రమేష్,కారోబర్ కొండపర్తి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీలో జెండా ఎగురవేసి, అమరవీరులకు ఘన నివాళి

### అమరవీరుల త్యాగాలు చిర స్మరణీయం

### గ్రామ సర్పంచ్ నంది మేడారం వీర్ పాల్





వాస్తవం : ధర్మారం

పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం నంది మే డారం గ్రామం గ్రామపంచాయతీ ఆవరణలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని సర్పంచ్ మేడారం వీర్ పాల్ గ్రామపంచాయతీ ఆవరణలో జెండా ఎండ ఎగరవేయడం జరిగింది. గ్రామపంచాయతీ వద్ద తెలంగాణ అమరవీరులకు సర్పంచ్ నంది మేడారం వీర్ పాల్ అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు. అలాగే వారిత్యాగాలనుస్మరించుకున్నారు. అనంతరం గ్రామ పంచాయతీ లో విధులు నిర్వహి స్తుంది ఇబ్బందికి నూతన వస్త్రాలు సమర్పించడం జరిగింది.అలాగే రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న సర్పంచ్ వీర్ పాల్ అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి జాతీయపతాకాన్నిఆవిష్కరించారు.ఈ సందర్భంగా సర్పంచ్ వీర్ పాల్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధన వెనుక విద్యార్థులు, యువత, ప్రజల త్యాగాలు, ఉద్యమ స్ఫూర్తి ఉన్నాయని అన్నారు. తెలంగాణ కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరుల సేవలు, త్యాగాలు ఎప్పటికీ మరువలేనివని పేర్కొన్నారు. వారి ఆశయాలకు అనుగుణంగా ప్రజా సంక్షేమం, సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తూ ముందుకు సాగుతోందని, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తోందని గ్రామ సర్పంచ్ వీరు పాల్ అన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వీర్ పాల్ ప్రజాప్రతినిధులు, గ్రామపంచాయతీ పాలకవర్గం, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

## ఈతకు వెళ్లి యువకుడు మృతి



వాస్తవం : హుస్నాబాద్

సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ లో గల ఎల్లమ్మ చెరువులో ఈత కొట్టేందుకు వెళ్లిన యువకుడు మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. కరీంనగర్ జిల్లా పచ్చునూరు గ్రామానికి చెందిన దాసారపు కార్తిక్ (25) హుస్నాబాద్ పట్టణంలోని నూతనంగా నిర్మితమవుతున్న ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనుల నిమిత్తం వచ్చినట్లు పేర్కొన్నారు. కాగా మంగళవారం స్నేహితులతో కలిసి చెరువులోకి దిగగా, నీటి లోతు ఎక్కువగా ఉండడంతో మునిగిపోయినట్లు చెప్పారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని స్థానికుల సహాయంతో వెలికి తీశారు. దీంతో కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. పంచనామా నిర్వహించిన పోలీసులు పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# కోమటిచేనులో ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

వాస్తవం : కాసిపేట

మంచిర్యాల జిల్లా, కాసిపేట మండలం,కోమటిచేను గ్రామం లో 12వ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు గ్రామ సర్పంచ్ జాడి.మాణిక్య శంకర్ జాతీయ పతాకాన్ని ఎగుర వేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాడి. మాణిక్య శంకర్ మాట్లాడుతూ, తెలంగాణ సాయుధ పోరాటం అనేది మూడు ప్రధాన విషయాలైనటువంటి "నీళ్లు,నిధులు,నియామకాలు" మరియు తెలంగాణ ప్రజల" ఆత్మ గౌరవం "కోసం దశాబ్దాల పాటు శాంతియుత, రాజకీయ,మరియు ప్రజల సామూహిక పోరాటాల వలన,చివరికి వేలాదిమంది అమరవీరుల త్యాగాల వలన, జూన్ 2, 2014న ప్రత్యేక రాష్ట్రంగా ఆవిర్భవించిందని చెప్పుకొచ్చారు. ఈ సందర్భంగా కోమటి చేను గ్రామపంచాయతీ కార్యదర్శి ఉదయ్ మాట్లాడుతూ, గ్రామపంచాయతీ అభివృద్ధికై ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటూ తమ సేవలను అందిస్తామని,అదేవిధంగా తమతో పాటు అహర్నిశలు గ్రామపంచాయతీ ప్రజల కోసం సేవలను అందిస్తున్నటువంటి పారిశుద్ధ కార్మికులైన, రవి, మల్లేష్, వెంకటస్వామి లను సర్పంచ్ జాడి.మాణిక్య శంకర్,వార్డ్ మెంబర్లు, దుర్గం. స్నేహ సూర్యప్రకాష్, కుమ్మరి. సురేష్,కార్యదర్శి ఉదయ్ శాలువలు కప్పి సన్మానం చేశారు.అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర 12వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని కోమటి చేను ప్రాథమిక పాఠశాల లో పనిచేస్తున్నటువంటి ఉపాధ్యాయులు డి. సుజాత, ఎ.సతీష్, విద్యార్థులు మరియు ప్రజలు పాఠశాలలో జాతీయ పతాకాన్ని ఎగురవేసి గౌరవ వందనాన్ని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామ సర్పంచ్ జాడి. మాణిక్య శంకర్ వార్డు మెంబర్లు, దుర్గం. స్నేహ సూర్య ప్రకాష్, కుమ్మరి.సురేష్ గ్రామపంచాయతీ కార్యదర్శి ఉదయ్ ,విద్యార్థులు ఉపాధ్యాయులు మరియు ప్రజలు పాల్గొన్నారు.



# ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



వాస్తవం : మాడుగుల

మాడ్గుల మండల కేంద్రంలో బీఆరెస్ మండల పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం మాడ్గుల గ్రామం లోని సబ్ స్టేషన్ ఎదురుగా వున్న బీఆరెస్ జెండా దిమ్మ వద్ద మాడ్గుల మండల బీఆరెస్ అధ్యక్షుడు జైపాల్ రెడ్డి ఆధ్వర్యంలో జెండా ఎగురవేసి, తెలంగాణ కోసం పోరాడిన అమరులకు జోహార్లర్పించారు. కొట్లాడు తెచ్చుకున్న తెలంగాణ కెసిఆర్ చేతిలో పదిలంగా ఉండేదని కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలకు అన్యాయం జరుగుతుందని టిఆర్ఎస్ నాయకులు అన్నారు జెండా ఆవిష్కరణ అనంతరం గోవిందు శ్రీధర్ అందరిచే ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షుడు వేమిరెడ్డి జైపాల్ రెడ్డి మండల నాయకులు, సర్పంచులు వివిధ గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

# జాతీయ జెండాను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్



వాస్తవం : సిరిసిల్ల

రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ జాతీయ జెండాను మంగళవారం ఆవిష్కరించారు.రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని తెలంగాణ తల్లి విగ్రహానికి జిల్లా కలెక్టర్ పూల మాల వేశారు. అనంతరం పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించి.. జాతీయ జెండాను ఆవిష్కరించారు. అంతకు ముందు జిల్లా కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో ఆవిష్కరించారు. పలువురు విద్యార్థులకు నోట్ బుక్ లు అందజేశారు.ఈకార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, ఏవో రాంరెడ్డి వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కాళేశ్వరం అంత్య పుష్కరాల్లో 650 మందికి 108 అత్యవసర వైద్య సేవలు

## 108 అంబులెన్స్ సేవలకు కలెక్టర్, డీఎంహెచ్ఓ ప్రశంసలు

వాస్తవం : భూపాలపల్లి

కాళేశ్వరం సరస్వతి అంత్య పుష్కరాలు విజయవంతంగా ముగిశాయి. ఈ పుష్కరాల సందర్భంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా 108 అంబులెన్స్ సిబ్బంది తీవ్ర ఎండలను సైతం లెక్కచేయకుండా భక్తులకు నిరంతర అత్యవసర వైద్య సేవలు అందించారు. పుష్కరాల కాలంలో మొత్తం 650 మందికి పైగా రోగులకు అత్యవసర వైద్య సేవలు అందించి, అవసరమైన వారికి ఆసుపత్రులకు తరలించారు. ముఖ్యంగా వడదెబ్బ, జ్వరాలు, ప్రమాదాలు, కిందపడటం, డీహైడ్రేషన్ తదితర అత్యవసర కేసులకు సకాలంలో స్పందించి ప్రాణాలను కాపాడారు. తీవ్రమైన వేసవి పరిస్థితుల్లో కూడా 108 పైలట్లు, ఈఎంటీలు,జిల్లా నిర్వహణ బృందం మరియు సహాయక సిబ్బంది అంకితభావంతో పనిచేసి సేవలను సమర్థవంతంగా నిర్వహించారు. 108 అంబులెన్స్ సిబ్బంది అందించిన విశిష్ట సేవలను జిల్లా కలెక్టర్ మరియు డీఎంహెచ్ఓ డా. మధుసూదన్ అభినందించి ప్రశంసించారు. ఈ సందర్భంగా జిల్లా మేనేజర్ వంకుడోత్ రాజు నాయక్ మాట్లాడుతూ, పుష్కరాల విజయవంతమైన నిర్వహణలో భాగస్వాములైన ప్రతి పైలట్, ఈఎంటీ మరియు సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల ప్రాణ రక్షణే లక్ష్యంగా ఎండలను సైతం లెక్కచేయకుండా సేవలు అందించిన 108 సిబ్బంది సేవలు అభినందనీయమని పేర్కొన్నారు.



# నిధులు అధికం..పనులు నాసిరకం

## ఏ గ్రామంలో చూసిన ఇదే పరిస్థితి అధికారుల పర్యవేక్షణ లేదు, అభివృద్ధి పేరిట నిధుల దుర్వినియోగం

వాస్తవం : చిగురుమామిడి

మండలంలో ఆర్అండ్ బి,పంచాయతీ రాజ్ శాఖ అధికారులు ఉన్నట్టా..? లేనట్టా..?అనే ప్రశ్న మండల ప్రజల నోట వినబడుతుంది.మండలంలో వివిధ గ్రామాల్లో నిర్మిస్తున్న రోడ్లు భవనాలు,సీసీ రోడ్లు ఒకటేంటి అన్ని అభివృద్ధి పనుల్లో నాణ్యతా లోపాలు స్పష్టంగా కనబడుతున్నా అధికారులు చర్యలు తీసుకోకపోవడంతో సంబంధిత శాఖల అధికారుల నిర్లక్ష్య ధోరణి,నాణ్యతా లోపాలతో ప్రజా ధనం దుర్వినియోగం అవుతుంది.గత సంవత్సరం ఇందుర్తి గ్రామంలో వేసిన రహదారి నిర్మాణ పనులలో నాణ్యత లేక ఆర్ సీసీ రోడ్డు ఎక్కడికక్కడ పగుళ్లు పట్టింది.ఇటీవల ఉల్లంపల్లిలో సీసీ రోడ్ల నిర్మాణం నాసిరకంగా నిర్మిస్తున్నారని గ్రామస్తులు ఆందోళన చేశారు.ఇలా మండలంలో వివిధ గ్రామాలను కలుపుతూ వేసిన బీటీ తారు రోడ్లు కూడా అక్కడక్కడ గుంతలు ఏర్పడుతున్నాయి.ఎంతో కాలం పాటు ఉండాల్సిన పనులు నాసిరకం నాణ్యతా లోపాలతో ఒకటి రెండు సంవత్సరాలకే వాటి కాలం చెల్లుతుంది. కాగా ఈ ఏడాది మార్చ్ నెలలో మంత్రి పొన్నం ప్రభాకర్ నవాబుపేటలో మిషన్ భగీరథ రక్షిత మంచి నీటి సరఫరా పథకంలో భాగంగా గ్రామ పంచాయతీ మంచినీటి బావి నుండి నీటి సరఫరాకు పైపులైన్ ఏర్పాటుకు ఎస్.డి.ఎఫ్ నిధులు 20 లక్షల రూపాయల అంచనా వ్యయంతో పనులను ప్రారంభం చేశారు.ఈ పనులను ఇ-టెండర్ ద్వారా కరీంనగర్ కు చెందిన ఓ గుత్తేదారు చేజిక్కించుకొని పైపులైన్ పనులను చేశారు. కానీ పనులను నామమాత్రంగా నాసిరకం,నాణ్యతా లోపంతో చేశారు.నవాబుపేట వాగుపై నిర్మించిన బ్రిడ్జి పైన స్టీల్ బిడ్ పైపును సిమెంట్ కాంక్రీట్ దిమ్మెలతో భవిష్యత్తులో పాడవకుండా ఏర్పాటు చేయాలి కానీ పైపులైన్ కు సిమెంట్ కాంక్రీటు దిమ్మెలు ఏర్పాటు చేయగా పనులు చేసి రెండు నెలల పూర్తి కాక ముందే ఎక్కడి దిమ్మెలు అక్కడ పగుళ్లు ఏర్పడి పైపులైను ఊగుతుంది.బావి దగ్గర పైపులైన్ సక్రమంగా ఏర్పాటు చేయలేదు ఇలా అయితే పైపులైను దెబ్బతిని రానున్న కాలంలో గ్రామ ప్రజలకు నీటి సరఫరాలో మళ్ళీ ఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తుందని గ్రామస్తులు తెలుపుతున్నారు.సంబంధిత శాఖల అధికారులు ఈ నిర్లక్ష్య ధోరణిని చూస్తూ ఊరుకున్నారని గుత్తేదారు నామమాత్రంగా పనులు చేసి వెళ్లాడని లక్షల రూపాయలతో అభివృద్ధి పనులు చేపడితే అధికారుల పర్యవేక్షణ లేదని ప్రజలు తెలుపుతున్నారు.మంత్రి పొన్నం ప్రభాకర్, ఉన్నతాధికారులు,ప్రభుత్వం నాణ్యత లోపాలతో చేస్తున్న పనులను ఉపేక్షించవద్దని మండల ప్రజలు కోరుతున్నారు.





# అమరవీరుల త్యాగాలకు చిహ్నం తెలంగాణ

## కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చాలి

### తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవంలో మాజీ ఎమ్మెల్యే వొడితెల సతీష్ కుమార్

వాస్తవం : హుస్నాబాద్

ఎందరో అమరవీరుల ప్రాణ త్యాగాలు, కేసీర్ లాంటి తెలంగాణ వాదులు, తెలంగాణలోని సబ్బండ వర్గాల ఉద్యమ ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని మాజీ ఎమ్మెల్యే వొడితెల సతీష్ కుమార్ అన్నారు. మంగళవారం సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ లోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సతీష్ కుమార్ మాట్లాడుతూ...1969 నుంచి 2014 వరకు ఎందరో తమ ప్రాణాలను లెక్క చేయకుండా ఉద్యమాలు చేశారన్నారు. 2001లో కేసీఆర్ ఆధ్వర్యంలో మొదలైన ఉద్యమం రాష్ట్రం సాధించే వరకు కొనసాగిందన్నారు. 2009లో కేంద్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ఇచ్చినట్టే ఇచ్చి వెనక్కి తీసుకోవడంతో ఉద్యమం ఉవ్వెత్తున లేచిందన్నారు. ఉద్యమానికి దిగివచ్చిన కేంద్రం ఎట్టకేలకు తెలంగాణ రాష్ట్రం ఇచ్చిందని చెప్పారు.





ప్రత్యేక రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ కోసం ప్రాణ త్యాగం చేసిన వారి కుటుంబాలకు రూ.10 లక్షలతో పాటు ప్రభుత్వ ఉద్యోగం ఇచ్చిందని చెప్పారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న కళాకారులకు సైతం ఉద్యోగం కల్పించిన ఘనత కేసిఆర్కే చెందుతుందని అన్నారు. ఇటీవల అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఉద్యమకారులకు అనేక వాగ్దానాలు చేసిందని, వాటిని వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఉద్యమకారులను మభ్యపెడుతూ కాలం వెల్లదీయకుండా వెంటనే వారికి ఇచ్చిన హామీలు నెరవేర్చాలన్నారు. లేకుంటే ఉద్యమకారులతో కలిసి పెద్ద ఎత్తున మరో ఉద్యమానికి శ్రీకారం చుడుతామని హెచ్చరించారు. ప్రజా పాలన అని చెప్పుకునే కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను కష్టాలపాలు చేస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను ఎట్లాగూ నెరవేర్చడం లేదని, కనీసం తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలనైనా ప్రభుత్వం నెరవేర్చాలని అన్నారు. త్వరలోనే హుస్నాబాద్ నియోజకవర్గంలో పార్టీ సభ్యత్వ నమోదును ప్రారంభిస్తామని తెలిపారు. గ్రామ గ్రామాన తిరిగి ప్రజలతో మమేకమై పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తామని సతీష్ కుమార్ వివరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం

## బిజెపి పార్టీ, బిఆర్ఎస్ పార్టీ, ప్రభుత్వ కార్యాలయాల్లో, పాఠశాలల్లో రాష్ట్ర అవతరణ దినోత్సవాలు

వాస్తవం : చందుర్తి

కాంగ్రెస్ పార్టీ చందుర్తి మండల శాఖ అధ్యక్షులు గొట్టె ప్రభాకర్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని బస్టాండ్ చౌరస్తా వద్ద మంగళవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. జాతీయ జెండాను ఎగురవేశారు. తెలంగాణ ప్రజల స్థితిగతులను మనోభావాలను గుర్తించిన కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియాగాంధీ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ప్రకటించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా గొట్టె ప్రభాకర్ మాట్లాడుతూ... సామాజిక న్యాయం, నీళ్లు, నియామకాలు, వాటాలు, బడుగు బలహీన వర్గాలకు సంక్షేమ పథకాలు, అభివృద్ధికి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ప్రకటించిన సోనియా గాంధీ ప్రదాతనని అన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమకారులను, కళాకారులను గుర్తు చేస్తూ... అమరవీరులను స్మరించారు.



ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తర్వాత కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సామాజిక న్యాయం, సంక్షేమ పథకాలు, ఆర్థిక స్వావలంబన, విద్య, వైద్య, ఆర్థిక అభివృద్ధి, ఆరు గ్యారంటీ పథకాలతో ముందుకు సాగుతుందని, మరింత ముందుకు సాగుతుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ పథకాలను ప్రజలందరు ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి చింతపంటి రామస్వామి, పార్టీ నాయకులు పులి సత్యం గౌడ్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ఇంఛార్జి న్యాత నవీన్, నాగులశంకర్, చిలుక భూమేష్, ప్రసాద్, వేల్పుల దేవస్వామి, తిప్పని నర్సయ్య, శ్రీనివాస్, మర్రి మల్లేశం, దారం చంద్రం, కృష్ణ, తదితరులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు. చందుర్తి మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ లో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సిఐ కట్ల రవీందర్ జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ జిల్లెల్ల రమేష్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా బిజెపి పార్టీ జెండా వద్ద మండల శాఖ అధ్యక్షులు మొకిలే విజేందర్ ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. భారత రాష్ట్ర సమితి పార్టీ ఆధ్వర్యంలో ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అలాగే మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాల్లో, గ్రామంలోని గ్రామపంచాయతీ కార్యాలయాల్లో, ప్రభుత్వ పాఠశాలల్లో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఎగురవేశారు.

# కెసిఆర్ పాలనలోనే తెలంగాణ సస్యశ్యామలం

## ఆవిర్భావ దినోత్సవ వేడుకలో బిఆర్ఎస్ నాయకులు

వాస్తవం : మాడుగుల

మండల పరిధిలోని ఇర్విన్ గ్రామపంచాయతీలో 12వ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి గ్రామ టిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆధ్వర్యంలో ఇర్విన్ బస్టాండ్ ఆంజనేయ స్వామి గుడి ఆవరణలో ఉన్న బీఆర్ఎస్ జెండాని ఎగరవేసి విద్యార్థి అమరవీరులకు జోహార్ అర్పించారు అనంతరం నాయకులు మాట్లాడుతూ 14 ఏళ్ల తెలంగాణ ఆకాంక్షను కొట్లాడు తెచ్చిన తెలంగాణను పదేళ్లు కేసిఆర్ సస్యశ్యామలంగా చేశాడని మాయమాటలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు అన్యాయం చేసిందని నాయకులు అన్నారు జెండా కార్యక్రమం అనంతరం విద్యార్థి అమర వీరుల యాదిలో పాటలు పాడుతూ కార్యక్రమాన్ని ముగించారు ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి పగడాల రవి. మాజీ ఎంపీటీసీ కొప్పుల తిరుపతమ్మ వెంకటయ్య. మాజీ సర్పంచ్ పుష్పలత జంగయ్య. వార్డు సభ్యులు కడారి అల్లాజి. మాజీ వార్డు సభ్యులు పగడాల శ్రీశైలం. టిఆర్ఎస్ నాయకులు. సీమార్ల వెంకటయ్య. బద్ది నరసింహ. బెల్లంకొండ రవి. జెల్ల శేఖర్ రాము. రాజు. శివ. శ్రీను. మల్లయ్య వెంకటయ్య. నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# సముద్రాల నూతన కార్యదర్శిగా సామ జీవన్ రెడ్డి



వాస్తవం : సిద్దిపేట

సిద్దిపేట జిల్లా కోహెడ మండలం సముద్రాల గ్రామానికి నూతన కార్యదర్శిగా విచ్చేసిన సామ జీవన్ రెడ్డినీ సన్మానం చేసిస్వాగతం పలికినారు. బి ఆర్ఎస్ శ్రేణులు గ్రామ అభివృద్ధికై యువ కార్యదర్శి ముందుండి సమన్వయంతో అభివృద్ధిలో పాలుపంచుకోవాలని బి ఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు చాడ శ్రీనివాసరెడ్డి తెలిపినారు ఇట్టి కార్యక్రమంలో ఉప సర్పంచ్, చింతకింది సింగరయ్య వార్డు మెంబర్లు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కొల్ల రాంరెడ్డి, దున్నపోతుల ఐలయ్య ఉప్పల రమేష్ వంగర గాల్ రెడ్డి వెంకట్ రెడ్డి రాజిరెడ్డి మహేందర్ బైరీ సాయి కృష్ణ పార్టీ కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై అవగాహనే మనకు శ్రీరామరక్ష

## సీఐ ముత్తు యాదవ్

వాస్తవం : రాజేంద్రనగర్

సైబర్ నేరాల పట్ల తీసుకునే జాగ్రత్తలు, అవగాహనే మోసాలకు గురికాకుండా మనకు శ్రీరామరక్ష అని హైదరాబాద్ కమిషనరేట్ రాజేంద్రనగర్ సిఐ ముత్తు యాదవ్ అన్నారు. మంగళవారం రాజేంద్రనగర్ లో సైబర్ నేరాలపై జరిగిన అవగాహన కార్యక్రమంలో స్థానిక బస్తీ వాసులతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ... లాటరీ తగిలిందని, కరెంట్ బిల్లు చెల్లించాలని ఫిషింగ్ లింకులు ఫోన్లకు సైబర్ నేరగాళ్లు పంపిస్తుంటారని తెలిపారు. అలాంటి లింకులను ఓపెన్ చేసి సమస్యలను కొని తెచ్చుకోవద్దని సూచించారు. డిజిటల్ అరెస్ట్ లాంటి ఫోన్ కాల్స్ కి భయపడవద్దని అన్నారు. పెట్టుబడి, జాబ్ మోసాలు, స్టాక్ మార్కెట్, ట్రేడింగ్ యాప్ ల ద్వారా సైబర్ నేరగాళ్లు వలవేసే అవకాశముందని చెప్పారు. వాటి జోలికి పోకుండా అలాంటి వాటి పట్ల జాగ్రత్తగా ఉండడమే శ్రేయస్కరం అన్నారు. ఫోన్లో మన వ్యక్తిగత సమాచారాన్ని, వివరాలను, పాస్వర్డ్ లను ఎవరికి చెప్పకూడదని పేర్కొన్నారు. ఎలాంటి అనుమానం ఉన్నా జాతీయ సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కి సమాచారం అందించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ నవీన్ ఎస్ఐ ప్రశాంత్ రెడ్డి విద్యార్థి జేఏసీ చైర్మన్ వేముల రామకృష్ణ శ్రీకాంత్ సాయి కిరణ్ బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.




# భద్రాచలం డిప్యూటీ డైరెక్టర్‌గా చందన

## శుభాకాంక్షలు తెలిపిన పీఆర్టీయూటీఎస్ నాయకులు

వాస్తవం : భద్రాచలం



ఐటీడీఏ భద్రాచలం డిప్యూటీ డైరెక్టర్గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన చందన ని పీఆర్టీయూటీఎస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా టిఆర్టియుటీఎస్ నాయకులు ఐటిడిఏ డిప్యూటీ డైరెక్టర్ తో చర్చించిన అంశాలు ఆదివాసీ ప్రాంతాల్లో విద్యాభివృద్ధి, పాఠశాలల అభివృద్ధిపై చర్చించారు. ఉపాధ్యాయుల సమస్యలను డీడీ దృష్టికి తీసుకెళ్లారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు పరస్పర సహకారంతో పనిచేయాలని నిర్ణయించారు. ఐటీడీఏ పరిధిలోని విద్యా కార్యక్రమాల బలోపేతానికి సంఘం తరఫున పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, శ్రీమతి చందన గారి నాయకత్వంలో ఐటీడీఏ భద్రాచలం మరింత అభివృద్ధి సాధించి, గిరిజన ప్రాంత విద్యా రంగంలో విశేష పురోగతి సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పూనెం నరసయ్య - భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు, పి ఆర్ టి యు టి ఎస్ కారంపూడి దశమ్ బాబు - పి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు బానోతు నాగులు - పి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ జెండా ఆవిష్కరణ

వాస్తవం : మోత్కూర్



రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ జెండా ఆవిష్కరణ కార్యక్రమం తహసిల్దార్ కార్యాలయం వద్ద తొమ్మిది గంటలకు అని సర్క్యులర్ పంపి ,8 20 నిమిషాలకే జెండా ఎగరవేసిన తైసిల్దార్ జ్యోతి తీరుపై స్థానిక ప్రజాప్రతినిధులు మండిపడ్డారు. ఆమె కార్యాలయానికి వెళ్లి ముందుగా జెండా ఎందుకు ఎగరవేశాలని ఆమెను నిలదీశారు ఎండల కారణంగా కలెక్టర్ ముందుగా ఎగరవేమన్నారు అని తహసిల్దార్ చెప్పారు. ఆ సమాచారాన్ని ముందుగా తమకెందుకు తెలియజేయలేదని, కనీసం గ్రూపుల్లో ఆయన పెట్టాలి కదా అని ఆమెను ప్రశ్నించారు. అన్ని జాతీయ పర్వదినాల జెండా ఎగరవేత కార్యక్రమం తహసిల్దార్ కార్యాలయం వద్ద 9 గంటలకు ఉంటుందని, దాన్ని మార్చి 8:30కే జెండా ఎగరవేయడం ఏమిటని, అలాంటప్పుడు తమనెందుకు పిలిచారని వారు ప్రశ్నించారు. ఇది తమను పిలిచి అవమాన పరచడమేనని వారు స్పష్టం చేశారు. సమయం మార్చిన విషయాన్ని ముందుగా అందరికీ తెలియజేయకపోవడం సరికాదని, మరోసారి ఇలా జరగవద్దని వారు హెచ్చరించారు. పుర అధ్యక్షురాలు గడ్డం స్వప్న, సోమ నరసయ్య, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి అవిశెట్టి అవిరిమల్లు భయని రాజు కౌన్సిలర్లు అన్నాల శ్రీవిద్య , గనగాని శైలజా ,నర్సయ్య, లోకృత్తా జిల్లా ఉపాధ్యక్షులు తీపిరెడ్డి సోమిరెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గండగోని రామచంద్ర గౌడ్, ఎద్ల శ్రీనివాస్, జినుకల కనకయ్య, సిపిఐ మండల కార్యదర్శి అన్న వెంకట్, టి. లక్ష్మీనరసయ్య ,పుల్కారం మల్లేష్, జిల్లా యూత్ కాంగ్రెస్ మాజీ కార్యదర్శి మందుల సురేష్,కాంగ్రెస్ మహిళా నాయకురాలు అన్నెపు పద్మ, బందెల రవి,అనిల్ తదితరున్నారు.

# రాజేంద్రనగర్‌లో ప్రీ ప్రైమరీ పాఠశాలలు

## ఎంఈఓ శంకర్ రాథోడ్

వాస్తవం : రాజేంద్రనగర్

రాజేంద్రనగర్ మండల పరిధిలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో 2026- 27 విద్యా సంవత్సరంలో కొత్తగా 20 ప్రీ ప్రైమరీ పాఠశాలలు ప్రారంభం కానున్నాయని రాజేంద్రనగర్ మండల విద్యాశాఖ అధికారి శంకర రాథోడ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ... గత సంవత్సరం నాలుగు ప్రీ ప్రైమరీ పాఠశాలలు ఉన్నాయని తెలిపారు. వీటితోపాటు ఈ విద్యా సంవత్సరం అత్తాపూర్, బుద్వేల్, హైదర్గూడా, మైలార్దేవ్పల్లి, పద్మశాలిపురం, బాబుల్ రెడ్డి నగర్, దుర్గానగర్, ఎర్రబోడ, గణేష్ నగర్, లక్ష్మీగూడా, మధుబన్ కాలనీ, నేతాజీ నగర్, రాంబాగ్, శివరాంపల్లి, శ్రీరామ్నగర్, ఉప్పరపల్లి, ఎన్టీ ఆర్ నగర్, సులేమాన్ నగర్, గగన్ పహాడ్, జేబీనగర్లోని ప్రభుత్వ పాఠశాలలలో ప్రీ ప్రైమరీ పాఠశాలలను ప్రారంభించనున్నట్లు తెలిపారు.



# వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం



వాస్తవం : వేములవాడ

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో మంగళవారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవస్థానం భీమేశ్వర సదన్లో ఆలయ కార్యనిర్వహణాధికారి ఎల్ రమాదేవి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తమ ప్రాణాలను అర్పించిన అమరవీరులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, పూలమాల సమర్పణ, హారతి కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ అర్చకులు, వేద పండితులువేదాశీర్వచనాలు అందజేసి తెలంగాణ రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలని, ప్రజలు సుఖశాంతులతో ఉండాలని ప్రార్థించారు. ఈ సందర్భంగా ఆలయ ముఖ్య కార్యాచరణ అధికారి ఎల్ రమాదేవి మాట్లాడుతూ....తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం కోసం జరిగిన ఉద్యమం, అమరవీరుల త్యాగాలు, రాష్ట్రం సాధించిన అభివృద్ధి గురించి వివరించారు. తెలంగాణ రాష్ట్ర ప్రగతిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, ఉద్యోగులు, అర్చకులు, వేద పండితులు, ఎస్ పీఎఫ్ సిబ్బంది, ప్రజాప్రతినిధులు భక్తులు పాల్గొన్నారు.

# జిల్లా పోలీస్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం



## జాతీయ జెండాను ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ

వాస్తవం : రాజన్న సిరిసిల్ల ప్రతినిధి

రాజన్న సిరిసిల్లజిల్లా పోలీస్ కార్యాలయంలో మంగళవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. జాతీయ జెండాను జిల్లా ఎస్పీ మహేష్ బిగితే జాతీయ జెండాను ఆవిష్కరించారు . ఈసందర్భంగా జిల్లా ఎస్పీ మహేష్ బి గితే మాట్లాడుతూ.....శాంతి భద్ర అభివృద్ధి వేగవంతం అవుతుందన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి,భవిష్యత్తుకు బలమైన పునాది వేయడంలో పోలీస్ శాఖ కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు. ప్రజల భద్రత, శాంతి పరిరక్షణ కోసం ప్రతి పోలీస్ అధికారి, సిబ్బంది అంకితభావంతో విధులు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ చంద్రయ్య, డిఎస్పీ లు నాగేంద్రచారి, శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు, జిల్లా ఎస్పీ కార్యాలయ ఏఓ పద్మ, సిఐ శ్రీనివాస్, నాగేశ్వ ర రావు, వెంకటేష్, రవీందర్,మొగిలి, రవి, ఆర్ఐ లు మధుకర్, సురేష్, ఎస్ఐ లు,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మంగళ్లపల్లి గ్రామాన్ని వేములవాడ మండలంలోకి మార్చండి




**వాస్తవం : వేములవాడ**

కోనరావుపేట మండలం పరిధిలో ఉన్న మంగళ్లపల్లి గ్రామాన్ని వేములవాడ మండలంలోకి మార్చాలని ఉప్పుల ఏసు రత్నం ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నిరసన వ్యక్తం చేస్తూ డిమాండ్ చేశారు. మంగళ్లపల్లి గ్రామం నుండి కోనరావుపేట మండల కేంద్రానికి వెళ్లేసరికి 20 కిలోమీటర్ల దూరం వస్తుందని, పది కిలోమీటర్ల దూరం లో ఉన్న వేములవాడ మండల కార్యాలకు వెళ్లేందుకు సులువుగా ఉంటుందని, అధికారులు ప్రజాప్రతినిధులు మంగళ్లపల్లి గ్రామాన్ని వేములవాడ మండలంలోకి మార్చాలని ఫ్లెక్సీతో నిరసన ప్రదర్శనతో డిమాండ్ చేశారు.

## ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**వాస్తవం : అడ్డగూడూరు**

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అడ్డగూడూరు మండల కేంద్రంలో తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ శేషగిరిరావు జాతీయ జెండా ఆవిష్కరించి సంబరాలు ఘనంగా నిర్వహించారు. దశాబ్దాల పోరాట ఫలితంగా ఈనాటి తెలంగాణ ఆవిర్భవించిందని ఆయన అన్నారు. మండలంలోని ప్రభుత్వ కార్యాలయాల్లో, వివిధ పార్టీల కార్యాలయాలు, గ్రామపంచాయతీ కార్యాలయంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం గ్రామపంచాయతీ సిబ్బందిని సన్మానించి, దుస్తువులు, సానిటైజర్ వస్తువులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ... నీళ్లు, నిధులు, నియమాకాల కోసం కుల,మత, వర్గ బేధం లేకుండా సబ్బండ వర్గాలు తీవ్రంగా ఉద్యమంచడం జరిగిందని అన్నారు. వేల మంది విద్యార్థులు, యువకుల బలిదానాలకు చలించిన సోనియా గాంధీ, తెలంగాణ ప్రకటన చేసిందని గుర్తు చేశారు. కానీ సీమాంధ్ర నాయకులు పార్టీలకు అతీతంగా అందరూ ఏకమై, తెలంగాణను అడ్డుకోవాలని ప్రయత్నించారు. ఇచ్చిన మాటకు కట్టుబడిన సోనియా గాంధీ, పార్లమెంటులో తెలంగాణ రాష్ట్ర బిల్లును ఆమోదించి తెలంగాణ ప్రజల చిరకాల వాంఛ నెరవేర్చింది. తెలంగాణ



ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత గద్దెనెక్కిన పాలకులు తెలంగాణ ఉద్యమకారులను విస్మరించారు. ప్రస్తుతం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వము తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి, సత్కరించి, సముచితమైన గౌరవం అందిస్తుందనీ అన్నారు.తెలంగాణ యుద్ధ నౌక గద్దర్ ను, కవి అందెశ్రీని, ప్రొఫెసర్ కోదండ రామ్ లను సముచితమైన రీతిలో గౌరవించింది. తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి వారికి సంక్షేమ పథకాలు, సముచిత గౌరవస్థానం కల్పించడానికి కృషి చేస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు.

## శ్రీ సాయి సరస్వతి విద్యానికేతన్ పాఠశాలలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**వాస్తవం : జూబ్లీహిల్స్**

తెలంగాణ ప్రజల దశాబ్దాల స్వరాష్ట్ర ఆకాంక్షలు నెరవేరిన చారిత్రాత్మక దినం జూన్ 2(2014) లో భారతదేశం లో 29 వ రాష్ట్రంగా తెలంగాణ అధికారికంగా ఆవిర్భవించింది. ఈ రోజు రాష్ట్ర వ్యాప్తంగా అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ, గొప్ప సాంస్కృతిక వైభవంతో ఆవిర్భవ వేడుకలను ఘనంగా జరుపుకుంటారు. అటువంటి వేడుకలలో భాగం గా మంగళవారం శ్రీ కృష్ణ నగర్( జూబ్లీహిల్స్ నియోజకవర్గం)యూసుఫ్‌గూడ లోని శ్రీ సాయి సరస్వతి విద్యానికేతన్ పాఠశాలలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాల అధ్యక్షులు, మనసున్న మనిషి కాంటెస్టడ్ కార్పొరేటర్ (రహ మత్ నగర్) బండపల్లి భవాని శంకర్ , చైర్‌పర్సన్ శిరీష భవాని శంకర్.విద్యార్థిని, విద్యార్థుల మధ్య భారతి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం యొక్క ప్రాముఖ్యతను గుర్తుచేస్తూ నిర్వహించిన ఈ వేడుకలు దేశభక్తి, ఐక్యత అభివృద్ధి పట్ల అందరిలో,ముఖ్యంగా విద్యార్థిని,విద్యార్థుల లో స్ఫూర్తిని నింపాయి.



## రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు



**వాస్తవం : మాడుగులపల్లి**

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం మాడుగుల పల్లి గ్రామపంచాయతీ భవనంలో ఘనంగా సర్పంచ్ ఆర్రూరి నరేష్ చేతుల మీదుగా జెండా పథకాన్ని ఆవిష్కరించారు అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాధన కోసం ప్రాణ త్యాగం చేసిన అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ అధికారులు సమన్వయంతో పని చేయాలని అన్నారు.

## పవన్ కల్యాణ్ పెయిడ్ ఆర్టిస్ట్

**తెలంగాణ ఏర్పాటును వ్యతిరేకించిన వ్యక్తి పవన్**
**తనకి ఆంధ్రాలోనే దిక్కు లేదని పవనే చెప్పుకున్నాడు**
**తెలంగాణ నాలుగు కోట్ల ప్రజల జాగీరు..**
**నీ అయ్యా జాగీరు కాదు: పొన్నం**

**హైదరాబాద్, జూన్02:** తెలంగాణ నాలుగు కోట్ల ప్రజల జాగీరు.. నీ అయ్యా జాగీరు కాదంటూ జనసేన పార్టీ అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌పై రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మండిపడ్డారు. మంగళవారం హైదరాబాద్‌లో జనసేనాని పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలపై మంత్రి పొన్నం ప్రభాకర్ గాంధీభవన్ వేదికగా స్పందించారు.మిస్టర్ పవన్ కళ్యాణ్.. ఇది మా అయ్యా జాగీరే అని మంత్రి పొన్నం స్పష్టం చేశారు. పవన్ కల్యాణ్ ఇక్కడికి వచ్చి పీకేదేంటీ? అని ఆయన ప్రశ్నించారు. పవన్ కల్యాణ్ పెయిడ్ ఆర్టిస్ట్ అని అభివర్ణించారు. తన దగ్గర డబ్బులు ఉంటే తాను కూడా పవన్‌తో ఒక క్యారెక్టర్ చేయిస్తానన్నారు. తెలంగాణపై పవన్ కళ్యాణ్ మరోసారి అక్కసు వెళ్లగక్కారంటూ మండిపడ్డారు.తెలంగాణ ఏర్పాటును వ్యతిరేకించిన వ్యక్తి పవన్ అని తెలిపారు. గద్దర్‌కు కారు కొనిచ్చా అని చెప్పినందుకు ముందు క్షమాపణ చెప్పాలంటూ పవన్‌ను మంత్రి పొన్నం ప్రభాకర్ డిమాండ్ చేశారు. చనిపోయిన వారి గురించి మాట్లాడాల్సిన అవసరం ఏంటి? అని ఏపీ డిప్యూటీ సీఎంను ఆయన సూటిగా ప్రశ్నించారు. తనకి ఆంధ్రాలోనే దిక్కు లేదని పవన్ చెప్పుకున్నాడని వ్యంగ్యంగా అన్నారు. ఉద్యమ సమయంలో కూడా ఆంధ్రా వాళ్ళని మేం ఏం అనలేదని పేర్కొన్నారు. మేం ఆంధ్రా వాళ్ళని ఏదో అన్నట్టు పవన్ కల్యాణ్ అబద్ధాలు చెబుతున్నాడంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.పార్లమెంటులో ఏ బిల్లు చేసినా తలుపులు మూసే పాస్ చేస్తారని మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పుకొచ్చారు. కొండగట్టుకు ఇచ్చిన పైసలు మీ అయ్యా జాగీరా? అని సందేహం వ్యక్తం చేశారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం రోజు మీటింగ్ పెట్టడం గెలకడం కాదా? అంటూ అసహనం వ్యక్తం చేశారు. పవన్ కళ్యాణ్ తిరిగితే జనాలు వస్తారు కానీ ఓట్లు వేయరని ఎద్దేవా చేశారు.పవన్ కళ్యాణ్ వచ్చినా, పోయినా మాకేం సంబంధం లేదన్నారు. తెలంగాణ ఎప్పుడైనా ఏపీ ప్రజలను స్వాగతిస్తూనే ఉంటుందని చెప్పారు. సినిమా నటుడిగా పవన్ ఎక్కడ తిరిగినా తమకేం ఇబ్బంది లేదన్నారు మంత్రి పొన్నం ప్రభాకర్.

## తెలంగాణలో జనసేన పోటీ

**దేశంలో తెలంగాణ అంతర్భాగం**
**మీ తాటాకు చప్పుళ్లకు జనసేన భయపడదు**
**భయపడేవాడినే అయితే పార్టీ పెడతానా?**
**తెలంగాణ అంటే గౌరవం ఉంది**
**పవన్ కల్యాణ్**

**హైదరాబాద్,జూన్02:** తెలంగాణలో జనసేన పార్టీ ఉంటుందని ఆ పార్టీ అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రకటించారు. తెలంగాణలో పోటీ చేస్తామని ఆయన కుండ బద్దలు కొట్టారు. మంగళవారం జూబ్లీహిల్స్‌లోని జనసేన పార్టీ కార్యాలయంలో ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మాట్లాడుతూ.. దేశంలో తెలంగాణ అంతర్భాగమని స్పష్టం చేశారు. తెలంగాణను వ్యతిరేకించిన వారే.. పదవుల్లో ఉన్నారని.. ఎమ్మెల్యేలు అయ్యారని పవన్ కల్యాణ్ వివరించారు. తెలంగాణ అంటే గౌరవం ఉంది కనుకే కొండగట్టు ఆలయానికి కోట్ల రూపాయిలు విరాళంగా ఇచ్చామన్నారు పవన్ కల్యాణ్. మీ తాటాకు చప్పుళ్లకు జనసేన పార్టీ భయపడదన్నారు. భయపడేవాడినే అయితే పార్టీ పెడతానా? అని ప్రశ్నించారు. తెలంగాణకు ద్రోహం జరిగితే మొట్టమొదట గొంతులేపేది జనసేన పార్టీనే అని స్పష్టం చేశారు. ఏం చేసినా ఓట్ల కోసం కాదు.. తనకు తెలంగాణపై ప్రేమ, మమకారం ఉన్నాయన్నారు. గుంటూరులో టీఆర్ఎస్ కార్యాలయం పెడితే స్వాగతించామని ఏపీ డిప్యూటీ సీఎం గుర్తు చేశారు.ఆంధ్రప్రదేశ్‌లోనే కాదు.. ఇక్కడ ఏమైనా చేస్తే తాను సీఎం అయిపోతానా? అని పవన్ కల్యాణ్ ప్రశ్నించారు. తెలంగాణను తానెప్పుడు అవమానించాను? అని ఆయన స్థానిక నేతలను ప్రశ్నించారు. తన పీక కోసినా కూడా భయపడేది లేదన్నారు. తనకు రెచ్చగొట్టడం ఇష్టం లేదని తెలిపారు. తనను ఎన్ని తిట్టినా పట్టించుకోనన్నారు.తెలంగాణలో ఉపాధి లేకపోతే తాను కారణమా? అని రాజకీయ పార్టీల నాయకులను ఆయన సూటిగా నిలదీశారు. మద్రాస్‌లో ఉన్న చిత్రపరిశ్రమ ఇక్కడికి ఎలా వచ్చిందన్నారు. ఆంధ్రా వాళ్లను తిడుతుంటే వాళ్లు ఇక్కడెలా ఉంటారన్నారు. ఇంకెంతకాలం ఆంధ్రావాళ్లను తిడుతూ కాలక్షేపం చేస్తారంటూ తెలంగాణలోని నాయకులకు ఆయన సూటిగా ప్రశ్నించారు. సడెన్‌గా ఇక్కడికి రావొద్దంటే ఎలా అని ఆయన ప్రశ్నించారు. తెలంగాణలో ఏపీ కాంట్రాక్టర్లు బాగానే ఉన్నారన్నారు.తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై తనకు గౌరవం ఉందన్నారు. తాను చెరువును కబ్జా చేశానని కొందరు అంటున్నారని.. అలా చేస్తే తనను ఇక్కడ ఉండనిస్తారా? అని ఆయన సూటిగా నిలదీశారు. తన ఫామ్‌హౌస్ కబ్జా అని తేలిస్తే.. దానిని రాష్ట్ర ప్రభుత్వానికే రాసిస్తానన్నారు. గద్దర్‌తో తనకు చాలా సాన్నిహిత్యం ఉందని గుర్తు చేసుకున్నారు. రాజకీయాల్లోకి రాకముందే తనకు గద్దర్ తెలుసునన్నారు.గద్దర్ ఒంట్లో బుల్లెట్లు దిగినప్పుడు ఎందుకు మాట్లాడలేదని రాజకీయ పార్టీల నేతలను పవన్ కల్యాణ్ సూటిగా ప్రశ్నించారు. గద్దర్ తమ పార్టీ కార్యాలయానికి వచ్చేవారని గుర్తు చేశారు. గద్దర్ బతికున్నప్పుడు మీరంతా ఎక్కడున్నారు? అంటూ తనను ప్రశ్నిస్తున్న నేతలకు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చురకలంటించారు.

**తెలంగాణ మీ అయ్య జాగీరా**

తెలంగాణ పోరాట స్ఫూర్తితో ఉత్తేజం పొందామని జనసేన పార్టీ అధ్యక్షుడు, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. తెలంగాణపై తనకున్న ప్రేమ రాజకీయాలకు అతీతమైనదన్నారు. తెలంగాణపై తనకు కొత్తగా వచ్చిన ప్రేమ కాదని పేర్కొన్నారు. తెలంగాణ నలుమూలలా పెరిగిన వాడిని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. తెలంగాణ బాగుండాలనే ఎప్పుడూ కోరుకున్నానని తెలిపారు. తన సినిమాల్లో తెలంగాణ స్ఫూర్తి కనిపిస్తుందని చెప్పారు. ఆదిలాబాద్ తాండాల్లో గడిపిన వాడిని.. ఆ తాండాల్లో దాహార్తి తీర్చిన వాడినని ఏపీ డిప్యూటీ సీఎం వివరించారు.తెలంగాణ విభజన తీరుకు తాము వ్యతిరేకమన్నారు. పార్లమెంట్ తలుపులు మూసి రాష్ట్ర విభజించిన తీరును ప్రశ్నించామని చెప్పారు. తనకు వారాహి యాత్రకు అనుమతి ఇచ్చింది తెలంగాణ అని వ్యాఖ్యానించారు. వైసీపీ తనను ఆంధ్రప్రదేశ్‌లో అడుగుపెట్టనివ్వనంటే ఈ ప్రాంతం ఆదరించిందని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వివరించారు.ఆంధ్రప్రదేశ్‌లోనే తాను అధికారం కోరుకోలేదన్నారు. అలాంటిది తెలంగాణలో ఎందుకు కోరుకుంటానని ఆయన ప్రశ్నించారు. ఆంధ్రప్రదేశ్‌పై తెలంగాణ ప్రజలు, నాయకులకు విద్వేషం లేదన్నారు. విద్వేషం చూపించి ఉంటే ఆ రాష్ట్ర ప్రజలు ఇక్కడ తిరిగేవారు కాదని పేర్కొన్నారు.హైదరాబాద్‌లో తనకేం పని కొందరు ప్రశ్నిస్తున్నారన్నారు. మీరు ఎవరు తనను బెదిరించడానికి అని ప్రశ్నించారు. తెలంగాణ మీ అయ్య జాగీరా అని వారిని ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ నిలదీశారు. తనపై దాడులు చేస్తామంటు న్నారన్నారు. తనకు తెలంగాణలో కంటే ఏపీలోనే బెదిరింపులు అధికంగా ఉన్నాయని చెప్పారు. 2019 తాను ఓడిపోయినప్పుడు.. తెలంగాణ వాసులే.. ఇక్క డ ఆ పరిస్థితి రాదన్నారని గుర్తు చేసుకున్నారు.